నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు తిరుపతి
మంగళవారం 17 మార్చి 2026
పేజీలు 12



# ప్రారంభం... ప్రశాంతం..



- జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైన పది పరీక్షలు
- రాహుకాలం సెంటిమెంట్‌తో ఏడు గంటలకే పరీక్షా కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులు
- పటిష్ట బందోబస్తు మధ్య తొలిరోజు ప్రశాంతంగా ముగిసిన తెలుగు పరీక్ష
- తొలి రోజు పరీక్షకు 552 మంది గైర్హాజరు
- పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేసిన విద్యార్థులు, తల్లిదండ్రులు
- పలు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్, డీఈఓ
- తల్లిదండ్రులతో సందడిగా మారిన పరీక్ష కేంద్రాలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** హమ్మయ్యా...పది పబ్లిక్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా 165 పరీక్షా కేంద్రాలలో పటిష్టబందోబస్తు మధ్య సోమవారం ప్రారంభమైన పదవతరగతి పరీక్షలకు విద్యార్థులు ఆలస్యం చేయ కుండా పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. తొలిరోజు అమ్మా నాన్నా లు, అవ్వాతాతల దీవెనెలతో ఆశీర్వాదం అందుకున్న విద్యార్థులు తమ హాల్‌టికెట్ నంబర్లతో పరీక్ష హాల్లోకి అడుగుపెట్టారు. విద్యార్థుల కంటే తల్లిదండ్రులు కాస్త ఒత్తిడికిలోనైట్లు స్పష్టంగా కనబడింది. ఎగ్జామినేషన్ సెంటర్లలో తల్లిదండ్రులు ఒకరినికారు విద్యార్థుల సామర్థ్యంపై చర్చించుకుంటూ 3.45గంటల పాటు ఉష్ణోగ్రతలను సైతం లెక్క చేయకుండా వడిగావులు కాస్తూ నిరీక్షించారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం

మిగతా 2లో



## అర్జీదారుల సమస్యలపై సకాలంలో
# పరిష్కారం చూపాలి

- ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 352 అర్జీలు
- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీల కు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) లో జిల్లా కలెక్టర్ అర్జీదారుల సమస్యలను సావధానంగా వింటూ

మిగతా 2లో

## వైసీపీ నేతలు అరెస్ట్

2 లో

రిమాండ్‌కు తరలింపు



## గుంతలమయమైన సర్వీస్ రోడ్డు
# పట్టించుకోని అధికారులు

- కొన్ని నెలలుగా వాహనదారుల ఇబ్బందులు
- గుంతలలో దిగినోళ్లు ఆసుపత్రి పాలే
- నెలకోసారి రోడ్డు వేయాలి

2 లో





8 లో

## పొట్టి శ్రీరాములు చేసిన పోరాటానికి
# తెలుగు వాడిగా గర్విస్తున్నాం

- జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్
- తెలుగు వారి కోసం ఎనలేని కృషి చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు
- ఆంధ్ర రాష్ట్ర అవతరణతో తెలుగు వారు గర్వంగా జీవిస్తున్నారు
- ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

# ఏపీలో పురాతత్వ అన్వేషణ ప్రతిపాదనల స్థితేంటి

- జ్ఞాన్ భారతం మిషన్ అంటే ఏమిటి
- ఆర్కియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ద్వారా సాధించిన ఫలితాలేంటి
- లోక్ సభలో పురాతన స్మారక చిహ్నాలు, స్థలాలను పరిరక్షించే సంస్థకు సంబంధించిన వివరాలను కోరిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు
- తక్షణం స్పందించిన భారత ప్రభుత్వం, లిఖిత పూర్వకంగా సమాధానమిచ్చిన కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ
- పర్యాటకశాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌కు కృతజ్ఞతలు తెలియజేసిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్లో పురాతత్వ అన్వేషణ ప్రతిపాదనల స్థితి ఏంటి, జ్ఞాన్ భారతం మిషన్ అంటే ఏమిటి ఆర్కియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ద్వారా సాధించిన ఫలితాలకు సంబంధించిన వివరాలను తెలియజేయాలని, తాను లోక్‌సభలో భారత ప్రభుత్వాన్ని కోరినట్లు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు. పార్లమెంటు సమావేశాలకు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు. ఆర్కియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా సంస్థ నిర్వహిస్తున్న పరిశోధనలు, ఆంధ్రప్రదేశ్లోని ఏఎస్ఐ పరిధిలో ఉన్న పురాతత్వ ప్రదేశాల జాబితాకు సంబంధించిన వివరాలను తెలియజేయాలని భారత ప్రభుత్వాన్ని కోరారు. చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు లేవనెత్తిన ప్రశ్నల్లోని అంశాలను పరిశీలిస్తే, గత రెండేళ్లలో అందిన కొత్త పురాతత్వ అన్వేషణ ప్రతిపాదనల జాబితా వివరాలు, వాటి ప్రస్తుత స్థితి, అలాగే గత ఐదు సంవత్సరాలలో భారత పురాతత్వ సర్వేక్షణ (ఏఎస్ఐ) పరిధిలో పురాతత్వ అన్వేషణలు, త్రవ్వకాలు, స్థలాల నిర్వహణ కోసం కేటాయించి విడుదల చేసిన నిధులు, వాటి వివరాలు.. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్‌లోని ఏఎస్ఐ

మిగతా 8లో

# ప్రారంభం... ప్రశాంతం..

(మొదటిపేజీ తరువాయి)

కలగకుండా జిల్లా విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఏర్పాటు చేశారు.

**పటిష్ట బందోబస్తు మధ్య పరీక్షలు ప్రారంభం...** జిల్లా వ్యాప్తంగా పోలీసు, విద్యాశాఖ అధికారులు సమన్వయం తో అన్ని పరీక్షా కేంద్రాలలో పటిష్ట బందోబస్తు చేర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పర్యవేక్షించారు. ప్రతి పరీక్షా కేంద్ర వద్ద ముగ్గురు నుంచి నలుగురు పోలీసులు విద్యార్థుల హాల్ టికెట్లను తనిఖీ చేయడంతోపాటు విద్యార్థిని క్షుణంగా పరిశీలించి లోనికి అనుమతించారు. జిల్లాలో గుర్తించిన 8 సమస్యాత్మక కేంద్రాలలో సీసీ కెమెరాల నిఘా నీడతో పాటు సిట్టింగ్ స్క్వాడ్లతో ప్రత్యేకంగా పర్యవేక్షించారు. దీంతో తొలిరోజు పరీక్ష ప్రశాంత వాతావరణంలో ముగిసింది.

**సెంటిమెంట్లో రెండు గంటల ముందే...** విద్యార్థులు గంట ముందు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు ఆదేశించారు. కానీ తల్లిదండ్రులు, కుటుంబ పెద్దల సూచన మేరకు విద్యార్థులు సెంట్మెంట్ కు ప్రాధాన్యత నిచ్చారు. సోమవారం 7.30 నుంచి 9గంటల వరకు రాహుకాలం ఉండటంతో తల్లిదండ్రులు అప్రమత్తమై విద్యార్థులను సమీప ఆలయాలకు తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం 7.30లోపు పరీక్షా కేంద్రాలలో అడుగుపెట్టే సంస్కృతిని పాటించారు. దీంతో జిల్లా వ్యాప్తంగా అన్ని పరీక్షా కేంద్రాలు విద్యార్థులు, తల్లిదండ్రులతో సందడిగా మారాయి.

**తొలిరోజు లాంగ్వేజ్ పరీక్ష ప్రశాంతం...** పదవతరగతి పబ్లిక్ పరీక్షలలో భాగంగా సోమవారం తొలిరోజు జరిగిన లాంగ్వేజ్ తెలుగు పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఎంతో టెన్షన్లో పరీక్షా హాల్లోకి ప్రవేశించిన విద్యార్థులకు తెలుగు పేపర్ కాస్త సులువుగా రావడంతో విద్యార్థులు కాస్త ఒత్తిడి నుంచి బయటపడ్డారు. దీంతో సాధారణ విద్యార్థి సైతం మంచి మార్కులు సాధిస్తాడనే నమ్మకం ఉందని ఉపాధ్యా యులు సైతం చర్చించుకుంటున్నారు. జిల్లాలో తొలిరోజు పరీక్షకు 27243మంది హాజరుకావాల్సి ఉండగా 28691 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో 552మంది గైర్హాజరైనట్లు అధికారులు ప్రకటించారు. అలాగే ఏపీఓపీఎస్ ఓపెన్ స్కూల్ పరీక్షలకు 885మందికి గాను 785 మంది హాజరయ్యారు. 100మంది తొలి రోజు



పరీక్షకు గైర్హాజరయ్యారు.

**పోటెత్తిన ఆలయాలు....హాల్ టికెట్లతో ప్రత్యేక పూజలు...** పదవతరగతి పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో జిల్లాలో సోమవారం ఉదయం గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని దేవాలయాలు విద్యార్థులు, తల్లిదండ్రులతో పోటెత్తాయి. పరీక్షలలో తమ పిల్లలు ప్రథమ శ్రేణిలో రాణించాలని తల్లిదండ్రులు ముడుపులు చెల్లిస్తామంటూ ప్రత్యే పూజలు నిర్వహించారు. విద్యార్థులు తమ హాల్ టికెట్లను దేవుని పాదాల చెంత ఉంచి ఆశీర్వాదం తీసుకుని పరీక్షా కేంద్రా లకు పయణమయ్యారు. అలాగే చర్చిలు, మసీదులలో విద్యార్థులు ప్రత్యేక ప్రార్థనలు చేసి గురువుల వద్ద ఆశీర్వాదం తీసుకున్నారు.

**పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్, డీఈఓ...** తిరుపతి నగరంలోని పలు పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ జిల్లా విద్యాశాఖాధికారి కేవీఎన్ కుమార్తో కలిసి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ప్రధానంగా సరోజినీదేవి లే ఆవుట్లోని ఎస్వీజేఎస్ఎం పాఠశాల, వరదరాజ నగర్లోని శశి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను ఆయన పరిశీలించారు. కేంద్రాలలో ఏర్పాట్లపైన, వసతులపైన అధికారులతో ఆరా తీసి ప్రత్యక్షంగా తనిఖీ చేశారు. అనంతరం పరీక్షా కేంద్రాలలో పరీక్షలు రాస్తున్న విద్యార్థుల తీరును నిశతంగా పరిశీలించారు. వేసవి ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రతి పరీక్షా కేంద్రంలో త్రాగునీరు, వైద్యశిభిరంతో పాటు ఓఆర్ఎస్, అత్యవసర మందులను అందుబాటులో ఉంచుకోవాలని వైద్య సిబ్బందికి సూచిం చారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటలకు తావులేకుండా చూడాలని, మాలాప్రాక్టీస్, మాస్ కాపీయింగ్లపై ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు. అలాగే పరీక్షల అసిస్టెంట్ కమిషనర్, డీఈఓ నగరంలోని సుమారు 5పరీక్షా కేంద్రాలను సందర్శించారు. ఇన్విజిలేటర్లు, సిట్టింగ్, ఫ్లైయింగ్ స్క్వాడ్లు నిర్వహణ, పరీక్షలు జరుగుతున్న తీరును ప్రత్యేక పరిశీలించారు.

## నెల్లూరు జిల్లాలో కనివిని రీతిలో జాతీయ ఉగాది పురస్కారాలు

### యంవి రావు ఫోన్ ఫౌండేషన్కు అభినందనలు తెలిపిన పలువురు ప్రముఖులు

**కోట, మేజర్న్యూస్:** మండల కేంద్రమైన కోటలో ఎంవి.రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ ఉగాది పురస్కారాలు అవార్డు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, తదితర రాష్ట్రాల నుంచి దాదాపు 100 మందికి పైగా ఎంవి రావు ఫౌండేషన్ వారు జాతీయ ఉగాది పుష్కారాల అవార్డులను అందజేశా రు. ఎంవి.రావు ఫౌండేషన్ అధ్యక్షులు లీలామహాల్ కృష్ణ మాట్లాడుతూ తమ



తల్లిదండ్రులు దిగంగత ముప్పవరపు వెంకటేశ్వరరావు, ఆదిలక్ష్మి దంపతుల జ్ఞాపకార్థంగా, ఫౌండేషన్ 18వ వార్షికోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో సేవలు అందించిన వారికి జాతీయ ఉగాది పురస్కారాల అవార్డులను అందజేశామన్నారు. అవార్డు సేకరించిన పలువురు ప్రముఖులు లీలామోహన్ దంపతులను ఘనంగా సత్కరించడం జరిగింది.

## అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలు చిరస్మరణీయం

### తహసీల్దార్ సయ్యద్ ఇక్బాల్

### వాకాడు మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా 125వ జయంతి వేడుకలు

**వాకాడు, మేజర్న్యూస్:** అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలు చిరస్మరణీయం అని తహసీల్దార్ సయ్యద్ ఇక్బాల్ పేర్కొన్నారు. ఆంధ్రుల ఆత్మగౌరవం, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలను వాకాడు మండల పరిషత్ కార్యాలయం లో సోమవారం ఘనంగా నిర్వహించా రు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అధికారులు, నాయకులు



ఘననివాళులర్పించారు. తహసీల్దార్ సయ్యద్ ఇక్బాల్ మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం కోసం అహర్నిశలు శ్రమించిన పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను జరుపుకోవడం మనందరికీ గర్వకారణమన్నారు. ఇన్చార్జ్ ఎంపీడీవో మరియు ఏవో శ్రీనివాసులు మాట్లాడుతూ, 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి తన ప్రాణాలను పణంగా పెట్టిన గొప్ప త్యాగధనుడు శ్రీరాములు అని కొనియాడారు. పొట్టి శ్రీరాములుఅంకితభావాన్ని గుర్తుచేస్తూ, శ్రీరాములు లాంటి వారు మరో పదిమంది ఉంటే ఏడాదిలోనే స్వరాజ్యం తెస్తాను అని జాతిపిత మహాత్మాగాంధీ పేర్కొన్న విషయాన్ని శ్రీనివాసులు గుర్తు చేశారు. అటువంటి మహనీయుడు భౌతికంగా మన మధ్య లేకపోయినా, ప్రతి ఆంధ్రుడి హృదయంలో చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో దేవదానం, టీడీపీ సీనియర్ నాయకుడు కోట శ్రీనివాసులు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ప్రభుత్వ డిగ్రీకళాశాలలో జాబ్మేళా

**నగిరి, మేజర్న్యూస్:** ప్రభుత్వ డిగ్రీకళాశాల నగరిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎంప్లాయిమెంట్ ఎక్చేజ్, కళాశాల జెకెసి విభాగం సంయుక్తంగా మంగళవారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ జాబ్మేళాలో 20 బహుళ జాతీయ సంస్థలు పాల్గొన్నారు వీటికి అర్హత కలిగినవారు ఉదయం 9:30 గంటలకు హాజర్కావచ్చని తెలియజేశారు. మరిన్నివివరాలకు రసూల్ (63009 54441), నాగరత్నం (8520048041) నెంబర్లను సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని యువతియువకులు సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ కోరారు.

## అర్జీదారుల సమస్యలపై సకాలంలో పరిష్కారం చూపాలి

(మొదటిపేజీ తరువాయి)

అర్జీలు స్వీకరించారు. పీజీఆర్ఎస్లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించ రాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ ఓపెనింగ్ లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. పీజీఆర్ఎస్లో వచ్చు అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు, జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శివ శంకర్ నాయక్, రోజ్మాండ్లతో కలసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి విన తులను స్వీకరించి, ఆన్లైన్నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు.



**శాఖల వారీగా అర్జీల వివరాలు...** రెవెన్యూ-232,పంచాయతీరాజ్-16, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్-11, గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీ -19, హోమ్ -16, సర్వే శాఖ-6, డిసేబుల్ వెల్ఫేర్ -1, స్కూల్ ఎడ్యుకేషన్ -2, బి.సి కార్పొరేషన్ - 1, వాటర్ రిసోర్సెస్ -3, ఎండోమెంట్ -1, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ -1, ఏపీ ఎస్పీడీసీఎల్ -6, ఫ్యామిలీ వెల్ఫేర్ - 4, స్కిమ్స్ - 1, సెకండరీ హెల్త్ - 1, హౌసింగ్ -2, ఎస్ హెచ్ ఏ ఐ -2, సివిల్ సప్లైస్ -5, రోడ్స్ అండ్ బిల్డింగ్స్ -1, రూరల్ డెవలప్మెంట్ -1, సమగ్ర శిక్ష అభియాన్ -2, అనిమల్ హస్బెండరీ -1, సోషల్ వెల్ఫేర్ -3, ఎల్ఐఎం -1, టూరిజం -1, టీటీడీ -1, రూరల్ వాటర్ సప్లై ఇంజనీరింగ్ -3, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ -2, ఏపీఎస్ఆర్టీసీ -2, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ -1, ఫారెస్ట్ -1, అగ్రికల్చర్ -1 వెరసి మొత్తం 352 అర్జీలు రావడం జరిగిందని, సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## గుంతలమయమైన సర్వీస్ రోడ్డు.. పట్టించుకోని అధికారులు

**పూతలపట్టు, మేజర్న్యూస్:** బెంగళూరు - నాయుడుపేట జాతీయ రహదారిలో పి కొత్తకోట గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీపురం గ్రామం వద్ద సర్వీస్ రోడ్డు గుంతల మయమైంది. గత మూడు నెలలుగా సర్వీస్ రోడ్డు నందు వాహనదారులు గుంతల వలన అనేక ఇబ్బందులు ఫాలో అవుతున్నారు పలు ప్రమాదాలు జరిగినట్లు స్థానికులు తెలిపారు అధికారులకు పలుమార్లు తెలియజేసిన ఏమాత్రం పట్టించుకోవడం లేదు అధికారులు నిర్లక్ష్యం కారణంగా వాహనాలు గుంతల లో దిగడం వలన అదుపుతప్పి ప్రమాదాలు జరిగి చిత్తూరు, తిరుపతి వంటి ప్రదేశాలకు హాస్పటల్ కు వెళ్తున్నారు



సర్వీస్ రోడ్డు పక్కన సైడ్ గోడ నిర్మించకపోవడంతో గ్రామంలో డ్రైనేజీ నీరు రోడ్డు పై రావడంతో మరింత పెద్దవిగా గుంతలు ఏర్పడుతున్నాయి దీనికి సంబంధించిన అధికారులు శాశ్వత పరిష్కారం చూపాలని వాహనదారులు కోరుతున్నారు..

## వైసీపీ నేతలు అరెస్ట్ రిమాండ్కు తరలింపు

**పెళ్లకూరు మేజర్న్యూస్:** మండలంలో ఉన్న వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డిని, ఎంపిపి పోలంరెడ్డి శేఖర్ రెడ్డి,



మాజీ సర్పంచ్ కుక్కా శ్రీనివాసులు వైసీపీ నాయకులు అట్ల గోపాల్తో పాటు మరి కొందరిపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించారు. వివరాల్లోకి వెళితే శనివారం మండలంలోని కలవకూరు ఇసుక రీచ్ వద్ద అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యతో పాటు వైసీపీ నాయకులు ఇసుక రీచ్ ను అడ్డుకున్నారు. అక్కడ ఉన్న సిబ్బందిపై వారి మధ్య తెలికపాటి వివాదం చోటు చేసుకుంది.దీంతో సూపర్వైజర్ బంద మల్లికార్జున రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై దారం ఆదిలక్ష్మి పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి నాయుడుపేట కోర్టుకు హాజరు పరిచి 14 రోజులు రిమాండ్ విధించడంతో జైలుకు తరలించారు.

## ప్రశాంతంగా పది పరీక్షలు

**బైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని కమ్మనపల్లి గురుకుల పాఠశాల బైరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలూరు, బాలికలు ఈ మూడు కేంద్రాలలోమొదటి రోజు సోమవారం పదవతరగతి తెలుగు పరీక్ష సజావుగా జరిగిందని ఎంఈఓ సుబ్రహ్మణ్యం తెలిపారు మొత్తం 608 మంది హాజరు కావలసి ఉండగా 596 మంది హాజరైనారని, 12మంది గైర్హాజరు అయినట్లు తెలిపారు.

## పేదల భూములకు పట్టాలు ఇవ్వాలని వినతి



**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** చిల్లకూరు మండలం తాసిల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ఎన్నో ఏళ్ళుగా తాము సాగు చేసుకుంటున్నా భూములకు పట్టాలు ఇప్పించాలని అంకుల పాటూరు గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఇంచార్జ్ తాసిల్దార్ జ్యోతికి వినతి పత్రం అందజేశారు. మాజీ ఎంపీపీ మధు సూదన్ రెడ్డి మాట్లాడుతూ అంకులపాటూరులో 500 పేదకుటుంబాల వారు అనేక సంవత్సరాలుగా ప్రభుత్వ భూమిని సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నారని పట్టాలు మంజూరు చేయాలని అనేక సంవత్సరాలుగా కోరుతున్నారని తెలిపారు. గతంలో దీనిపై హైకోర్టు విచారించి పట్టాలు మంజూరు చేయాలని ఆదేశించిందని ఆయన ఇప్పటివరకు పట్టాలు మంజూరు చేయలేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గాలి కుంటు వ్యాధి గోడ పత్రికలు విడుదల



**గూడూరు, మేజర్‌న్యూస్:** రైతులకు ఉపయుక్తమైన గాలికుంటు వ్యాధి నివారణ వ్యాక్సిన్ గోడ పత్రికలను ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ ఆవిష్కరించారు. సోమవారం ఉదయం చెన్నూరులో నిర్వహించిన కార్యక్రమంలో గాలి కుంటు వ్యాధి కారణంగా పశు పోషకులు తీవ్రంగా నష్టపోతారన్నారు. దీని నివారణకు వర్షాకాలం వచ్చే ముందుగానే నివారణకు ప్రభుత్వం వ్యాధినిరోధక టీకాలు ఇస్తుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం నెల రోజులు (మార్చి16–ఏప్రిల్15) జరుగుతుందన్నారు. గూడూరు ప్రాంతీయ వైద్యశాల పరిధజలోని అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమం జరుగుతుందని పశువైద్య సంచాలకులు డాక్టర్ సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ గోపీనాయక్, పశువైద్య సిబ్బంది, తెలుగుదేశం నాయకులు భాస్కర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, కృష్ణయ్య, మట్టం శ్రావణి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హోటల్‌ల్లో ఆకస్మిక తనిఖీలో పది సిలిండర్లు స్వాధీనం



**బైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని వివిధ హోటల్లలో వంట గ్యాస్ సిలిండర్లను అక్రమంగా వినియోగిస్తున్నట్టు సమాచారం అందడంతో తహసీల్దార్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. తనిఖీలో హోటల్‌లో గృహ వినియోగానికి కేటాయించిన గ్యాస్‌సిలిండర్లను వ్యాపార అవసరాలకు వాడుతున్నట్లు గుర్తించారు. దీంతో వివిధ హోటల్లో ఉన్న 10గ్యాస్ సిలిండర్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై సంబంధిత హోటల్ యజమానిపై కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. అనంతరం తహసీల్దార్ మండల కేంద్రంలోని ఇండియన్ గ్యాస్ కార్యాలయంలో కూడా ఆకస్మిక తనిఖీ నిర్వహించి రికార్డులను పరిశీలించారు. గ్యాస్ డీలర్ డాక్టర్ కృష్ణవేణి, సిబ్బందితో మాట్లాడి, అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి వంట గ్యాస్ సిలిండర్లు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు

### 9 కేంద్రాల్లో 1539 మంది విద్యార్థులకు పరీక్షలకు ఏర్పాట్లు



**పుత్తూరు: మేజర్‌న్యూస్:** పుత్తూరు పట్టణం, పరిసర ప్రాంతాల్లో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు రాసేలా అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పుత్తూరు ఎంఈఓ తిరుమలరాజు ఆధ్వర్యంలో మొత్తం 9 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా, ఈ కేంద్రాల్లో కలిపి 1539 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యా రు. పరీక్షల నిర్వహణకు సంబంధించి ప్రతి కేంద్రంలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించారు. కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమల్లో ఉంచారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు నిర్వహించగా, విద్యార్థులు సమయా నికి కేంద్రాలకు చేరుకుని పరీక్షలు రాశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించారు.

**పుత్తూరు పరిధిలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలు, విద్యార్థుల సంఖ్య ఇలా ఉన్నాయి...** జడ్పి హైస్కూల్ పుత్తూరు గేట్‌లో 220 మంది, జడ్పి హైస్కూల్ (గర్ల్స్) పుత్తూరులో 250 మంది, నారాయణ ఈఎం హైస్కూల్ ఎన్టీఆర్ కాలనీలో 232 మంది, ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ హైస్కూల్ పుత్తూరులో 130 మంది, ఎంపీయూపీఎస్ మెయిన్ పుత్తూరులో 152 మంది, ఏపీఎస్‌డబ్ల్యూ రెసిడెన్షియల్ స్కూల్ (గర్ల్స్) గోపాలకృష్ణాపురంలో 131 మంది, జడ్పి హైస్కూల్ గొల్లపల్లెలో 174 మంది, జడ్పి హైస్కూల్ రాచపాలెంలో 147 మంది, జడ్పి హైస్కూల్ పరమేశ్వరమంగళంలో 103 మంది పరీక్షలు రాశారు.

# రైతన్నా - మీకోసం వారోత్సవాలలో ఎమ్మెల్యే పాశం



**గూడూరు, మేజర్‌న్యూస్:** రైతన్నా – మీకోసం వారోత్సవాలలో భాగంగా ఎంఎల్ఏ డాక్టర్ పాశం సునీల్‌కుమార్ ఇంటంటికి తిరిగి ప్రభుత్వం అన్నదాతకు ఇస్తున్న సహకారంపై కరపత్రాలను పంపిణీ చేశారు. సోమవారం ఉదయం గూడూరు మండలం చెన్నూరు గ్రామంలో అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకం ద్వారా నగదు తీసుకున్న రైతుల ఇంటి వద్దకు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ స్వయంగా వెళ్లి కూటమి ప్రభుత్వం పనితీరును స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి రైతులకు కరపత్రం అందించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సహాయంతో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు చెప్పిన విధంగా అన్నదాత సుఖీభవ నగదును రైతుల ఖాతాలో జమ చేశామన్నారు. ఎన్నికలకు ముందు చెప్పిన హామీలన్నీ కూటమి ప్రభుత్వం నెరవేర్చుందని, పనిచేసే ప్రభుత్వాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. చెన్నూరు గ్రామంలోని నాయకులు స్థానికంగా ఉన్న కొన్ని సమస్యలను తెలియజేశారని, త్వరలోనే వాటిని పరిష్కరిస్తానన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన అన్నదాత సుఖీభవ కార్యక్రమం విజయవంతం అయిందని రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని, కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు 20వేల రూపాయలు నగదును రైతులు ఖాతాల్లోకి జమ చేయడం జరిగిందని వెల్లడించారు. తిరుపతి పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి మాట్లాడుతూ చెన్నూరులో ప్రభుత్వ జూనియర్ కాలేజీని ఏర్పాటు చేస్తే చెన్నూరు చుట్టుపక్క గ్రామాల నుండి వచ్చే పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యేని కోరారు. చెన్నూరు అరుంధతి వాడలో 20 లక్షల రూపాయలతో సిసి రోడ్లు నిర్మించామని ఈ అభివృద్ధి కార్యక్రమానికి సహకారం అందించిన ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ నెలబల్లి భాస్కర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎల్లసరి శ్రీనివాసరెడ్డి, 24 సొసైటీ అధ్యక్షులు అల్లూరు కరుణాకర్ రెడ్డి, శ్రీకిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, పట్టాభిరామిరెడ్డి, డివిఎంసి సభ్యులు ఏసుపాక పెంచలయ్య, అబ్దుల్ రహీం, శ్రీకాంత్ రెడ్డి, మట్టం మురళి, చెన్నూరు నీటి సంఘం అధ్యక్షులు హేమ కుమార్ రెడ్డి, మల్లి శ్యామల, కుందకూరు మౌనిక వ్యవసాయ శాఖ ఎడి గోపీనాయక్, అధికారులు, సచివాలయ సిబ్బంది వీఆర్వోలు, వెటర్నరీ వైద్య సిబ్బంది, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాధన కోసం ప్రాణతర్పణం చేసిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు



**కోట, మేజర్‌న్యూస్:** ఉమ్మడి ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాధన కోసం ప్రాణతర్పణం చేసిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు అని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవస్థానం కమిటీ గౌరవ సలహాదారు బి. విజయ్ భాస్కర్, గౌరవాధ్యక్షులు గునుపూడి నంద కుమార్, సోమిశెట్టి భాస్కర్,ఆలయ కమిటీ అధ్యక్షులు విశ్వనాథం నాగరాజు పేర్కొన్నారు. కోటలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహం శ్రీపొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలను వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవాలయం కమిటీ అధ్యక్షులు విశ్వనాథం నాగరాజు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అందరికీ స్వీట్లు పంచిపెట్టారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరిదేవి ఆలయం కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీ పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర ప్రత్యేక ఏర్పాటు కోసం 58 రోజుల పాటు నిరాహార దీక్ష చేసి 1952 డిసెంబర్ 15న అమరజీవి అయ్యారన్నారు. తెలుగువారి కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడిగా, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు కారకుడిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారన్నారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవం, భాషా గౌరవం కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలను ప్రతి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత మనందరిదని అన్నారు.పొట్టి శ్రీరాములు జీవితం మనకు దేశభక్తి,త్యాగం,సమాజసేవ, ఐక్యత,భాష, సంస్కృతి పట్ల గౌరవాన్ని నేర్పుతుందని ఆయన్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని పొట్టి శ్రీరాములు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు నున్నా లక్ష్మీనారాయణ, సభ్యులు రమేష్, ఇన్నమూరి శ్రీనివాసులు పాల్గొన్నారు.

# కామిరెడ్డి నీ అరాచకాలు ఇక సాగవు

### ఇసుక రీచ్ సిబ్బంది పై దాడి చేయడం హేయమైన చర్య

### దౌర్జనం చేసిన వారిపై చట్ట పరమైన తీసుకోవాలని డిమాండ్

### టీడీపీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య యాదవ్



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** పెళ్లకూరు మండలంలో చిల్లకూరు గ్రామానికి చెందిన వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి పై టీడీపీ మండల నాయకులు విరుచుకు పడ్డారు.మండలంలో ఇకపై నీ ఆరాచకాలు సాగవని మండిపడ్డారు.పెళ్లకూరు మండలంలోని కొత్తూరు గ్రామం వద్ద టీడీపీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శనివారం మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యతో కలిసి మండలంలో ఉన్న వైసీపీ నాయకులును వెంటబెట్టుకొని కలవకూరు ఇసుక రీచ్‌లో ఉన్న సిబ్బందిపై దాడి హేయమైన చర్య అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఇసుకను అక్రమంగా దోపిడీ చేసి సొమ్ము చేసుకుంది మీరు కాద అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇసుక రీచ్ లను ఏర్పాటు చేసి టెండర్‌లు పిలిచి టెండర్ పాడు కున్న వ్యక్తి ఇసుకను ప్రభుత్వ నియమ నిబంధనలతో సరఫరా చేస్తుంటే దానిని అడ్డుకోవడం సరికాదు అన్నారు.మండలంలో జరిగే ప్రతి చిన్న విషయానికి మీరు జోక్యం చేసుకోవడం సబబు కాదన్నరు. స్థాయికి మించి రాజకీయాలు చేయలే కాని స్థాయి దిగజారే విధంగా రాజీకీయాలు చేయరాదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మండలం ప్రశాంత వాతావరణంలో ఉంటే గొడవలు సృష్టించడంలో పాత్ర ప్రముఖంగా ఉండన్నారు.కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి రాజకీయాల్లో తన ఉనికిని కాపాడకోసమే ఇదంతా చేస్తున్నారన్నారు.ఇసుక రీచ్‌లో సిబ్బంది పట్ల దౌజర్ణం చేసిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురళి కృష్ణా రెడ్డి, స్వర్ణముఖి ఆనికట్టు ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ పేరం రమేష్ నాయుడు, టీడీపీ సీనియర్ నాయకులు పాపాడి రాజ్ గోపాల్ రెడ్డి, టీడీపీ మండల యువ నాయకులు శిరసనంభేటీ చైతన్య కృష్ణా రెడ్డి, నాయకులు దువ్వూరు రాకేష్ రెడ్డి, నక్రావుల లోకేష్ నాయుడు, నేలవల్లి సిద్దులయ్య నాయుడు, మస్తాన్ రెడ్డి,మల్లు ప్రసాద్, అక్కర పల్లి మాధవ్ రెడ్డి, పునబాక పోలయ్య, పాలచురు నరేంద్ర యాదవ్, మస్తాన్, వేలూరు రమేష్ రెడ్డి, కోటా రమేష్ యాదవ్ పాల్గొన్నారు.

# వైసిపి నుండి తెలుగుదేశం పార్టీలో చేరిన ప్రముఖులు

**చిల్లకూరు మేజర్ న్యూస్:** చిల్లకూరులోని జ్యోతి వే బ్రిడ్జ్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద సోమవారం మండలంలోని కమ్మవారిపాలెం గ్రామం నుండి సర్పంచ్ చిట్టేటి నారాయణ, ఏరూరు గ్రామం నుండి పి.ఎ.సి.ఎస్ మాజీ చైర్మన్ చేవూరు నాగరాజు, ఎంపీటీసీ చేవూరు మాధవి, తిమ్మనగారిపాలెం గ్రామం నుండి సర్పంచ్ గిద్దలూరు సుమలత ఈ మూడు గ్రామాల నుండి సుమారు 300 మంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెంచలకోన ఆలయ మాజీ చైర్మన్ తానంకి నానాజీ, శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ సమక్షంలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు నచ్చి చిలుకూరు మండలంలో సుమారు 300 మంది పైగా వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేయడం జరిగిందన్నారు. వీరిని తమ సొంత కుటుంబ సభ్యులు లాగా చూసుకోవడం జరుగుతుందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయాలను అందించి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో



మండల పార్టీ అధ్యక్షులు దువ్వూరు రాజశేఖర్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పట్టాభిరామిరెడ్డి,కార్యదర్శి నెలటూరు చిరంజీవి, చిల్లకూరు పిఎసిఎస్ అధ్యక్షులు కొండా రామచంద్ర రెడ్డి, లైవ్ స్టాక్ డైరెక్టర్ గుండా లీలావతి, 7వ క్లస్టర్ ఇంచార్జి పూడిపర్తి ప్రవీణ్ కుమార్ రెడ్డి, అన్నం మునిశేఖర్ గౌడ్, సర్పంచ్ సతీష్ రెడ్డి, చాకిరి యస్వంత్, సి.ఏ రామచంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ నెల దర్శన కోటా వివరాలు విడుదల

**తిరుమల, మేజర్ న్యూస్:** 2026 జూన్ నెలకు సంబంధించి టీటీడీ విడుదల చేయు వివిధ దర్శనాల, గదుల కోటా వివరాలు ఈ విధంగా ఉన్నాయి.తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల( సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవ) కు సంబంధించిన మే నెల కోటాను మార్చి 18న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.ఈ సేవా టికెట్లు ఎలక్ట్రానిక్ డిప్ కోసం మార్చి 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు.ఈ టికెట్లు పొందిన వారు మార్చి 20 నుండి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి టికెట్లు మంజూరవుతాయి. కాగా కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ, జ్యేష్ఠాభిషేకం టికెట్లను 21న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్ లైన్ లో విడుదల చేయనుంది. అలాగే వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటాను 21న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. అంగ ప్రదక్షిణ టోకెన్ల కోటాను 23న ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు. శ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్ల కోటాను 23న ఉదయం 11 గంటలకు విడుదల చేయనున్నారు. వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను 23న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను 24న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. కాగా తిరుమల, తిరుపతిలలో గదుల కోటాను 24న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. వెబ్‌సైట్ ద్వారా శ్రీవారి ఆర్జితసేవలు, దర్శన టికెట్లు బుక్ చేసుకోవాలని కోరడమైనది.

# ప్రశాంతంగా పదోతరగతి పరీక్షలు

**– పరీక్షలకు 17 మంది గైర్హాజరు**



**చంద్రగిరి , మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా సోమ వారం ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు చంద్రగిరిలో ప్రశాంతంగా నిర్వహించారు. చంద్రగిరి ప్రభుత్వ బాలికల పాఠశాల, పనపాకం, రంగంపేట, శ్రీ చైతన్య చిల్డ్రన్స్ అకాడమి, తొండవాడ, శ్రీ చైతన్య హై స్కూల్ తొండవాడ లో పరీక్షలు నిర్వహించారు. ఆరు సెంటర్లలో కలిపి 1152 మంది విద్యార్థుల పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 1137 మంది పరీక్షలకు హాజరయ్యారు. 17 మంది (ఇద్దరు ప్రైవేట్ విద్యార్థులు) విద్యార్థులు వివిధ కారణాల చేత పరీక్షకు హాజరు కాలేదు. పరీక్షలు నేపథ్యంలో ప్రతి సెంటర్ వద్ద తాగునీరు, మెడికల్ కిట్టు అందుబాటులోకి తెచ్చారు. చంద్రగిరిలో పరీక్షల సందర్భంగా పలు పాఠశాలలో పరీక్షల నిర్వాహకులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:45 నిమిషాల వరకు పరీక్షల ప్రశాంతంగా జరిగాయి. పరీక్షలు రాసే విద్యార్థులు ఉదయం తొమ్మిది గంటలకల్లా పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. చంద్రగిరి బాలికల పాఠశాల, శ్రీ చైతన్య చిల్డ్రన్స్ అకాడమీ, శ్రీ చైతన్య హై స్కూల్ పరీక్షలు రాసే విద్యార్థులు 9 గంటల దాకా గేటు తీయకపోవడంతో రోడ్డుపైనే వేచి ఉన్నారు. పలు పరీక్షా కేంద్రాలను ఎంఈఓ లు లలిత కుమారి, భాస్కర్ బాబు తనిఖీ చేశారు

# శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి శివయ్య ప్రచారం రథం

**– దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ స్పష్టం**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రచార రథం శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 135 గ్రామ పంచాయతీల్లో తిరిగేలా చర్యలు తీసుకున్నామని శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. దీని ఫలితంగా దేవస్థానం ప్రాశస్త్యంతో పాటు ఆలయంలో జరుగుతున్న పూజలు గురించి భక్తులుకు తెలియజేయడం జరుగుతుందన్నారు. భక్తులకు దేవస్థానం కల్పిస్తూ వున్న సదుపాయాలు, పూజా టిక్కెట్లు వివరాలు తెలియజేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే కొత్త ఈఓ బీకే వెంకటేశులు దేవస్థానం అద్దె గదుల్లో బస చేసే భక్తులకు అన్న ప్రసాదం అందించేందుకు తీసుకున్న చర్యలు అభినందనీయం అన్నారు. అలాగే ఉచిత బస్సులును ఇకపై ఆర్ టిసి బస్టాండ్ నుంచి కూడా భక్తులను దేవస్థానం వరకు



నడుపుతామన్నారు. చైర్మన్ ఛాంబర్ లో సిసి కెమెరాలు పెట్టడం వల్ల కలిగే ఇబ్బంది ఏమిటి.. దీనివల్ల ఎవరికీ నష్టం జరుగుతుందని ప్రశ్నించారు. సిసి కెమెరాలు తన హయాంలో కొత్తగా ఏర్పాటు చేసామా.. గతంలో పనిచేసిన చైర్మన్ లు ఏర్పాటు చేసుకోలేదా.. అని ప్రశ్నంచారు. దేవస్థానం చైర్మన్ ఛాంబర్ లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల ఆలయంలో జరిగే అవినీతి, అక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి మార్గం సులభతరం అవుతుందన్నారు. కొంత మంది అక్రమార్కులు సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జీర్ణించుకోలేక బురద జల్లే ప్రయత్నం చేస్తూ వున్నారని చైర్మన్ తెలిపారు. కూటమి ప్రభుత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయక స్వామి వారి సేవలో భక్తులకు మెరుగైన సేవలు అందించడానికి తన వంతు కృషి చేస్తూ వున్నామని స్పష్టం చేశారు. మొత్తం మీద ట్రస్ట్ బోర్డు సమావేశం ఏర్పాటు చేసి దేవస్థానం ప్రచార రథంను నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి ఒక్కో రోజు ఒక గ్రామానికి పంపేందుకు అనుమతి తీసుకుంటామన్నారు.

# పిజిఆర్ఎస్‌కు 95 ఫిర్యాదులు

**– జిల్లా ఇన్చార్జి కలెక్టర్ రాజేంద్రన్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో 95 ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ రాజేంద్రన్ తెలిపారు. రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాల ద్వారా స్వీకరించిన అర్జీలను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని అలాగే అర్జీదారుల సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఏ. రాజేంద్రన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో సోమవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగిందని ప్రజల నుంచి అర్జీ స్వీకరించే కార్యక్రమంలో డిఆర్ఓ మోహన్ కుమార్, చిత్తూరు ఆర్డీవో శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్ కరుణ



కుమారి, కలెక్టరేట్ ఏవో వాసుదేవన్, అర్బన్ ఎమ్మార్వో , కులశేఖర్, రూరల్ ఎంఆర్ఓ కళ్యాణి,వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**– రైతన్న మీకోసం ఇంటింటి కార్యక్రమంలో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాష్ట్రం లోని కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. "పీఎం కిసాన్ యోజన అన్నదాత సుఖీభవ" రైతన్న మీకోసం ఇంటింటి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం చిత్తూరు రూరల్ మండలం కుచ్చివేడు గ్రామంలో



పర్యటించారు. గ్రామంలో రైతుల ఇళ్ల వద్దకే వెళ్లి మాట్లాడారు. అన్నదాత సుఖీభవ నిధులు అందిందా అని అడిగి తెలుసుకున్నారు. రైతులు ప్రస్తుతం చేపడుతున్న వ్యవసాయ పనులు వివరాలపై ఆరా తీశారు. అనంతరం పొలాల్లో వ్యవసాయ పనులు చేస్తున్న రైతులతో మాట్లాడారు. స్థానిక నాయకులతో కలిసి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, తెదేపా నాయకులు చంద్రప్రకాష్, రఘు, శ్యామ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనురాధ గిరి, టీడీపీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, మేషాక్, నరేష్, శశికర్ బాబు, దేవరాజు నాయుడు, ఢిల్లీ బాబు, రాజా, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే బొజ్జల ఆధ్వర్యంలో ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలనే త్యాగం చేసిన మహనీయుడు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 125 వజయంతి సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణం మున్సిపల్ కార్యాలయంలో పాలాస ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో భాను ప్రకాశ్ రెడ్డి , మున్సిపల్ కమిషనర్ భవానీ ప్రసాద్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఆ మహనీయుని త్యాగనిరతిని స్మరించుకున్నాము. ఈ సందర్భంగా ఒక కీలక నిర్ణయం తీసుకున్నాము. వచ్చే ఏడాది పొట్టి శ్రీరాములు జయంతి నాటికి మన శ్రీకాళహస్తిలో ఆయన విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తామని ఈ రోజు సగర్వంగా ప్రకటిస్తున్నాను. తెలుగు వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే ఆయన ఆశయాల సాధనలో





మనమందరం భాగ స్వాములవుదాంఅని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓటమి నాయకులు బిజెపి నేత కోలా ఆనంద్, పట్టణ అధ్యక్షులు జి విజయ్ కుమార్, తెలుగుదేశం నాయకులు పేట బాలాజీ రెడ్డి ,ఏఎంసీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు, పాలకమండలి సభ్యులు గుర్రప్ప శెట్టి, గోపీనాథ్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా మృత్యుంజయ స్వామి అభిషేకం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో శ్రీ మృత్యుంజయ స్వామి వారికి ప్రత్యేకపూజలు, అభిషేకం, హారతులు నైవేద్యంలను ఆలయ అర్చకులచే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, శ్రీకాళహస్తి పట్టణం ప్రజలు పాల్గొన్నారు.





# అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములుకు ఘన నివాళ ర్పించిన ఎమ్మెల్యే నెలవల

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట ప్రాంతంలోని మున్సిపాలిటి సమీపంలో ఉన్న అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్బంగా సూళ్లూరుపేట పట్టణంలో శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, అనంతరం ఆమె మాట్లాడుతూ శ్రీ పొట్టి శ్రీరాములు తన ప్రాణ త్యాగంతో తెలుగు రాష్ట్రం సాధించిన మహనీయుడని స్వాతంత్ర్య సమరయోధుడు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన అమరజీవి పొట్టి శ్రీరాములు అని, ఆయన ఒక వర్గానికో ఒక ప్రాంతానికో చెందిన నాయకుడు కాదు అని, తెలుగు ప్రజలు ఉన్నంత కాలం ఆయన త్యాగాన్ని స్మరించుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తడ, సూళ్లూరుపేట, తహసిల్దార్లు రవికుమార్, పెల్లూరు గోఫి నా థ్ రెడ్డి, యండి ఓ , మురళి కృష్ణ, సూళ్లూరుపేట ఎయంసి ఛైర్మెన్ ఆకుతోట రమేష్, సీనియర్ తెలుగు దేశం పార్టీ నాయకుడు తిరుమూరు సుధాకర్ రెడ్డి, మాజీ చెంగాళ్లమ్మ ఆలయ



ఛైర్మన్ కాళంగి ప్రభాకర్, రైతుసేవా సహకార సంఘం అధ్యక్షులు ఏ, జి. కిషోర్, ఈ. వి, సురేష్ అలవల శ్రీనివాసులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విరించి 2కే26 ప్రారంభం

**– విద్యార్థులలో నైపుణ్యాభివృద్ధికి దోహదం : విసి ఉమ**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** పద్మావతి మహిళా వర్సిటీ లోని స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో మూడు రోజులు పాటు నిర్వహించే జాతీయ స్థాయిలో టెక్నో--కల్చరల్ ఫెస్ట్ విరించి--2కే26 సోమవారం ధృతి మల్టీపర్పస్ హాల్లో ఘనంగా ప్రారంభమైంది. ఎస్ఓఈటి డైరెక్టర్ ప్రొఫెసర్ పి.మల్లికార్జున అధ్య క్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ వి.ఉమ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఆర్.ఉషా పాల్గొని జ్యోతి ప్రజ్వ లన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమ సమన్వయకర్త పి.వింధ్య విరించి--2కే26లో నిర్వహించబోయే సాంకేతిక, సాంస్కృ తిక కార్యక్రమాలను వివరించారు. ఈ ఉత్సవం విద్యార్థులలో తార్కిక



ఆలోచన, సృజనాత్మకత ప్రతిభను ప్రదర్శించే అవకాశాన్ని కల్పిస్తుం దని తెలిపారు. ఇప్పటికే వివిధ కార్యక్రమాలకు 581 మంది విద్యా ర్థులు నమోదు చేసుకున్నట్లు ఆమె తెలియజేశారు. ప్రొఫెసర్ పి.మల్లి కార్జున విరించి నిర్వహణ బృందాన్ని అభినందిస్తూ విద్యార్థులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సాంకేతిక జ్ఞానం, ఆత్మవిశ్వాసం మరియు వినూత్న ఆలోచనలను అభివృద్ధి చేసుకోవా లని ప్రోత్సహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన విసి ఉమ మాట్లాడు తూ విరించి--2కే26ను టెక్నాలజీ కళల ఉత్సవంగా ఉన్నాయని పేర్కొన్నారు. విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాం టి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులను క్వాంటం టెక్నాలజీ వంటి ఆధునిక రంగాల్లో జ్ఞానం సంపాదించాలని ప్రోత్సహించారు. గెలుపు కంటే పాల్గొనడం, కలిసి పనిచేయడం నాయకత్వ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం ముఖ్యమని పేర్కొన్నా రు. రిజిస్టర్ ఆర్ ఉష మాట్లాడుతూ విరించిలో పాల్గొనడం పట్ల ఆనం దం వ్యక్తం చేశారు. ప్లేస్మెంట్ సెల్ నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాల గురించి తన అనుభవాలను పంచుకున్నారు. కళలు, ఆలోచనలు, కార్యాచరణ అనే భావనను వివరిస్తూ విద్యార్థులు తమ వినూత్న ఆలో చనలను పంచుకోవాలని ప్రోత్సహించారు. మూడు రోజులు పాటు జరిగే వివిధ సాంకేతిక సాంస్కృతిక కార్యక్రమాలతో కొనసాగుతుంది.

# శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్ న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపి విరామ సమయంలో బీసివై పార్టీ అధినేత బోడే రామచంద్ర యాదవ్, తమిళ సినీ నటుడు, దర్శకుడు శశికుమార్ లు వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో పండితులు వేదశీర్వచనం అందించగా....ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.





## స్టార్టప్‌ల వ్యాపార ప్రణాళిక పై బూట్‌క్యాంప్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పద్మావతి మహిళా వర్సిటీ లోనిఎస్ఎస్ఐఐఈ -టెక్నాలజీ బిజినెస్ ఇన్క్యుబేటర్ ఆధ్వర్యంలో "స్టార్టప్‌ల కోసం బిజినెస్ ప్లానింగ్ ఫండ్ రైజింగ్" అంశంపై రెండు రోజుల జరిగే బూట్‌క్యాంప్‌ను సోమవారం సావేరి సెమినార్ హాల్‌లో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి వ్యాపార నిర్వహణలో 23 ఏళ్ల అనుభవంతో 20 సంవత్సరాలు విజయవంతంగా ఎగ్జిట్లు కలిగి అందులో రెండు 2 యూనికార్న్ కలిగిన సింగపూర్‌కు చెందిన గోవిన్ హోల్డింగ్స్ సంస్థ స్థాపకుడు గ్రూప్ సీఈఓ డా.ఆనంద్ గోవిందలూరి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. స్టార్టప్‌లు ప్రభావవంతమైన పిచ్ డెక్ ఎలా తయారు చేయాలి అనే విషయాన్ని వివరించారు. ఆర్థిక ప్రణాళిక ఎలా ఉండాలి వంటి అంశాలను స్పష్టంగా చూపించడం అవసరమని తెలిపారు. వర్సిటీ విసి ప్రొఫెసర్ వి.ఉమ, రిజిస్టర్ ప్రొఫెసర్ ఆర్ ఉషా పాల్గొని బూట్ క్యాంప్ నిర్వహణకు తమ మద్దతు ప్రోత్సాహాన్ని అందించారు. ఎస్ఎస్ఐఐఈ--టిబిఐ సీఈఓ డా. జె. సూర్యకుమార్ మాట్లాడుతూ ఈ బూట్‌క్యాంప్ ద్వారా పాల్గొన్న స్టార్టప్‌లకు బిజినెస్ ప్లానింగ్, ఫండ్ రైజింగ్, ఇన్వెస్టర్ రెడీనెస్ స్టార్టప్ విస్తరణ వంటి అంశాలపై ఉపయోగకరమైన అవగాహన లభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బూట్‌క్యాంప్‌లో 50 మంది స్టార్టప్‌లు పాల్గొన్నాయి.





## అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ చెప్పారు. అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 125వ జయంతి పురస్కరించుకొని సోమవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం 58 రోజుల పాటు ఆమరణదీక్ష చేసిన పొట్టి శ్రీరాములు త్యాగానికి నిదర్శనంగా అమరావతి తుళ్లూరులో 58 అడుగుల భారీ విగ్రహాన్ని, స్మృతి వనాన్ని ఏర్పాటు చేసి నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రారంభించినట్లు చెప్పారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు షణ్ముగం రెడ్డి, ప్రధాన కార్యదర్శి సునీల్ చౌదరి, మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజన్, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, చంద్రప్రకాష్, సురేంద్ర కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ పాఠశాల ప్రారంభించిన ఎమ్మెల్యే కురుగొండ్ల

**వెంకటగిరి, మేజర్‌న్యూస్:** వెంకటగిరి లో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కార్పొరేట్ సంస్థల సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధులు కీలకంగా మారుతున్నాయని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పేర్కొన్నారు. చిన్నారుల ఆరోగ్యం, విద్యాభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు ముఖ్యమైనవని ఆయన అన్నారు. బంగారుపేట బీసీ కాలనీలో టీవీఎస్ సర్వీసెస్ సీఎస్ఆర్ నిధులు, గ్రామస్తుల సహకారంతో నిర్మించిన నూతన అంగన్వాడీ భవనాన్ని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అనేక అంగన్వాడీ కేంద్రాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని విమర్శించారు. ప్రస్తుతం ప్రభుత్వం చిన్నారుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పేద కుటుంబాల అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న పీ4 కార్యక్రమం ద్వారా సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చే సంస్థలు పేద కుటుంబాలను దత్తత తీసుకొని సహాయ సహకారాలు అందిస్తున్నాయని తెలిపారు. వెనుకబడిన గ్రామాలను ఎంపిక చేసి అక్కడి ప్రజల అవసరాలను గుర్తించి సేవలు అందిస్తున్న టీవీఎస్ ఫైనాన్స్ సేవలను ప్రత్యేకంగా ప్రశంసించారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల అభివృద్ధికి సంస్థ ఎప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్య, ఆరోగ్యం, మౌలిక సదుపాయాల అభివృద్ధికి సీఎస్ఆర్ నిధులతో కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు. బంగారుపేట బీసీ కాలనీలో కొత్తగా నిర్మించిన అంగన్వాడీ భవనం ద్వారా చిన్నారులకు మెరుగైన విద్యా వాతావరణం, పోషకాహార కార్యక్రమాలు అందుబాటులోకి వస్తాయని గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. భవన నిర్మాణానికి సహకరించిన టీవీఎస్ సంస్థ ప్రతినిధులు, గ్రామ పెద్దలను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు, కమిషనర్, టీవీఎస్ ట్రస్ట్ సిబ్బంది, చేనేత డైరెక్టర్, క్లస్టర్ ఇంచార్జు, యూనిట్ ఇంచార్జి లు, స్థానిక వార్డు కౌన్సిలర్, మహిళా నాయకురాళ్లు, స్థానిక నాయకులు, అంగన్వాడీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.



## 10వ తరగతి పరీక్ష కేంద్రాలు పరిశీలన

**- డీఎస్పీ టి.సాయినాథ్**

**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** సోమవారం నుండి పది పరీక్షలు మొదలైన సందర్భంగా చిత్తూరు జిల్లా ఇంచార్జ్ ఎస్పీ ఎల్.సుబ్బారాయుడు ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ ఎస్ఆర్. రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో చిత్తూరు డీఎస్పీ టి.సాయినాథ్ పట్టణములోని శ్రీచైతన్య, నారాయణ, లిటిల్ ఫ్లవర్, గిరింపేట లోని మునిసిపల్ హై స్కూల్స్ ల పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షా హాల్‌లు, విద్యార్థులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ టి. సాయినాథ్ మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ తరఫున పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రత్యేకంగా పోలీసులు పర్యవేక్షణ కొనసాగిస్తారని చెప్పారు. పరీక్షల సమయంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, పరీక్షా కేంద్రాల వద్ద భద్రతను మరింత బలోపేతం చేసి పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## ప్రతి కార్మికుడికి అండగా ఎన్డీఏ ప్రభుత్వం



**కుప్పం,మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ప్రతి కార్మికుడికి అండగా ఎన్డీఏ ప్రభుత్వం ఉన్నదని ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో కుప్పం శ్రీ వినాయక పెయింటర్ వర్కర్స్ సంఘం వారికి మునిసిపాలిటీ పరిధిలోని మోడ్రన్ కాలనీలో కేటాయించిన ప్రభుత్వ స్థలంలో సోమవారం నూతన భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని ఆ సంఘం సభ్యులతో కలిసి శ్రీకాంత్ ఘనంగా నిర్వహించారు. ఈ భవనం పూర్తి అయితే నియోజకవర్గంలోని పెయింటర్ కార్మికులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రతి కార్మికుడికి అండగా ఎన్డీఏ ప్రభుత్వం ఉందని చెప్పడానికి ఇది ఒక మంచి నిదర్శనం అని అన్నారు.

## ప్రత్యేక అలంకరణలో కొండ మల్లీశ్వరస్వామి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని మాంబేడు పంచాయతీ డిఆర్ అండ్ కండ్రిగ



అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండ మల్లీశ్వరి స్వామి ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. సోమవారం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజనేయస్వామిని భక్తులు దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శివ అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు. అనంతరం అష్ట శివ లింగ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యనిర్వాహకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** స్థానిక మండల పరిధిలోని శ్రీ శ్రీ పరమహంస యోగానంద



విద్యాలయంలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలులి ఘనంగా నిర్వహించారు. 1928 ఫిబ్రవరి 28 న కాంతి పరిక్షేపణ సిద్ధాంతాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన సి వి రామన్ గురించి విద్యాలయ ప్రిన్సిపల్ ఆజాద్ హుస్సేన్ విద్యార్థులకు సి వి రామన్ గొప్పతనాన్ని ఆయన సైన్స్ లో చేసిన కృషిని తెలియజేశారు. దేశంలో సైంటిఫిక్ టెంపర్, రీసెర్చ్, ఇన్నోవేషన్ ను ప్రోత్సహించే విధంగా ప్రతి సంవత్సరం సోమవారం జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటాము అని నేటి సమాజంలోనూ ప్రతి ఒక్కరు వారి జీవితంలోనూ సైన్స్ అనేది చాలా ముఖ్యమైనది అని తెలియజేశారు. ఈ దినోత్సవ సందర్భంగ విద్యార్థులు అనేక రకాల సైన్స్ ప్రాజెక్టులు , కృత్యాలను ప్రదర్శించారు. గెలుపొందిన విద్యార్థుల ప్రశంసా పత్రాలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు నారాయణ రెడ్డి, సంపత్, అక్షత , నళిని, వీణ విద్యాలయ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని జయప్రదం చేశారు.

## వెన్ను పోటు దారుడు 786 రఫీ

**వైకాపా పట్టణ అధ్యక్షుడు కృపాకర్ రెడ్డి**



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సూళ్లూరుపేట పట్టణ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కృపాకర్ రెడ్డి మాట్లాడుతూ ' నాయుడు పేట పట్టణ ప్రాంతానికి చెందిన 786 రఫి అనే వ్యక్తి ఒక వెన్ను పోటు దారుడు ఎక్కడ సంపద ఉంటే అక్కడ ఉండే వ్యక్తి అలాంటి రఫీ , మచ్చ లేని నాయకుడు మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, అల్లూరు అనిల్ రెడ్డి, ని వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్థాయి నీది కాదు ని హెచ్చరెంచారు, నువ్వు ఏ పార్టీలో ఉన్నా వారికి వెన్ను పోటు పొడిచే వ్యక్తివి అంతే కాదు తల్లి పాలు తాగి తల్లి రొమ్ము గుద్దేరకం నీది. పార్టీ మారి ప్రతి దాంట్లో కమీషన్లు ఆఖరికి పొట్టును కూడ వదల కుండా కమీషన్ వసూలు చేస్తున్నది అందరికి తెలిసిందే. నువ్వు మా నాయకుల పై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు. మీరు చేస్తున్న అక్రమాలను ప్రజలకు తెలియ పరిస్తే మా పై విమర్శలు చేస్తున్నారు.

# వాకాడు గ్యాస్ ఏజెన్సీలో తహసీల్దార్ తనిఖీలు

**- జె సి ఆదేశాలతో రంగంలోకి దిగిన రెవెన్యూ యంత్రాంగం**

**- స్టాక్ రిజిస్టర్లను, పంపిణీ వివరాలను పరిశీలించిన అధికారులు**







**వాకాడు, మేజర్‌న్యూస్ :** జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు వాకాడు తహసీల్దార్ సూచనలతో సోమవారం మండల కేంద్రంలోని సాయి కృష్ణ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీని రెవెన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్ యాదవ్ తన సిబ్బందితో తనిఖీ చేశారు. వాట్సాప్, సోషల్ మీడియాలో వస్తున్న వివిధ ఫిర్యాదులు, వార్తల నేపథ్యంలో ఈ తనిఖీలు నిర్వహించినట్లు తహశీల్దార్ సయ్యద్ ఇక్బాల్ తెలిపారు. ఏజెన్సీలో గ్యాస్ సిలిండర్ల లభ్యత, వినియోగదారులకు అందుతున్న పంపిణీ తీరును అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రస్తుతం ఏజెన్సీ వద్ద ఉన్న స్టాక్ వివరాలను అధికారులు వెల్లడించారు. మొత్తం 530 సిలిండర్లు ఉండగా, 362 పంపిణీ చేశారు. ప్రస్తుతం 168 సిలిండర్లు నిల్వ ఉన్నాయని గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం తెలియజేశారు. పెద్ద సిలిండర్లు మొత్తం 96 సిలిండర్లకు గాను 36 పంపిణీ చేయగా, ఇంకా 60 సిలిండర్లు నిల్వ ఉన్నట్లు అధికారులు గుర్తించారు. గ్యాస్ పంపిణీలో ఎటువంటి అవకతవకలు జరగకుండా చూడాలని, వినియోగదారులకు ఇబ్బంది కలగకుండా స్టాక్ మెయింటైన్ చేయాలని ఏజెన్సీ ప్రతినిధులకు తహశీల్దార్ సూచించారు. ఈ కార్యక్రమంలో వాకాడు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్ యాదవ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి

**కుప్పం,మేజర్ న్యూస్:** ఆంధ్ర రాష్ట్ర స్థాపన కోసం ప్రాణత్యాగం చేసిన మహానేత అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా కుప్పంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుప్పం పట్టణంలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (కడ) ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ వికాస్ మర్మత్ (ఐఏఎస్), ప్రభుత్వ విప్ శ్రీ కంచర్ల శ్రీకాంత్ , పికెఎం ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ మాట్లాడుతూ, ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకై పొట్టి శ్రీరాములు చేసిన నిరాహార దీక్ష, త్యాగం





భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ప్రజల హక్కుల కోసం తన ప్రాణాలను అర్పించిన మహనీయుడిగా ఆయనను ఎప్పటికీ గుర్తుంచుకోవాలని, ఆయన చూపిన మార్గం మనందరికీ ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పార్టీ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్,కడ అడ్వైజర్ రాజకుమార్, క్లస్టర్ ఇంచార్జి కన్నన్, మాజీ తిరుపతి గంగమ్మ దేవస్థానం చైర్మన్ ఆర్. ఆర్.రవి, స్థానిక ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

**జనసేన ఆధ్వర్యంలో :** ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని జనసేన పార్టీ ఇంచార్జ్ నరేష్ పేర్కొన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా కుప్పం నియోజకవర్గంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు గంగమ్మ ఆలయ బోర్డు సభ్యులు పవన్ మహేష్, ఎఎంసి డైరెక్టర్ పవన్ కుమార్, ఆర్. మంజునాథ్ శెట్టి, సురేష్, విజయ్, బాబు విజయ్, నూర్ భాష తదితరులు పాల్గొన్నారు. వీరమహిళలు నవనీతకృష్ణ, సరస్వతి హాజరై అమరజీవికి నివాళులు అర్పించారు.

## లైన్‌మెన్‌గా పదోన్నతి పొందిన సామివేలు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** విద్యుత్ శాఖలో అసిస్టెంట్ లైన్‌మెన్‌గా పనిచేస్తున్న ఎం. సామివేలు అలియాస్ పవన్ లైన్‌మెన్‌గా పదోన్నతి పొందారని గిరింపేట విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ ఇస్మాయిల్ అహ్మద్, డీఈ మునిచంద్రలు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం వారు మాట్లాడుతూ విద్యుత్ శాఖలో తన దైన శైలిలో విద్యుత్ లైన్ల మరమ్మత్తులు, వినియోగదారుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంతో గుర్తించిన విద్యుత్‌శాక లైన్‌మెన్‌గా పదోన్నతి కల్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ సిబ్బంది డీఈలు, ఏఈలు మునిచంద్ర, వివేకానందరెడ్డి, శివకుమార్, విద్యుత్ శాఖ కార్మికులు ఘనంగా సామివేలును దుశ్శాలువలతో సన్మానించి అభినందించారు.



## పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి

**గుడిపాల, మేజర్‌న్యూస్:** ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా ఘనంగా నిర్వహించారు. ఈ



సందర్భంగా ఎంపీపీ గోళ్ళ హరిప్రసాద్ చౌదరి, ఎంపీడీఓ శిరీష, సింగిల్ విండో చైర్మన్ దేవపత్ని ప్రతాప్ నాయుడు కలిసి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు భారత స్వాతంత్ర్య సమరయోధుడిగా దేశానికి విశేష సేవలు అందించిన మహనీయుడని తెలిపారు. ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం ఆయన 58 రోజుల పాటు నిరాహార దీక్ష చేపట్టి ప్రాణత్యాగం చేసి అమరజీవిగా చరిత్రలో నిలిచారని పేర్కొన్నారు. ఆయన త్యాగ ఫలితంగానే భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు నాంది పలికిందన్నారు. రాష్ట్ర కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారి జయంతి సందర్భంగా 58 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి వారికి నిజమైన నివాళి అర్పించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ వేణుగోపాల్, ఈఓపీఆర్డీ, ఏఈ పీఆర్ ప్రసాద్ నాయుడు, ఏపీఎం సుధారాణి, ఏపీఓ పుష్పలత, బోస్, నాయకులు చల్లా, నగరాజ, దొరబాబు, సురేష్, అన్బు, రవి తదితరులు పాల్గొన్నారు.

## త్యాగశీలి పొట్టి శ్రీరాములు



**పాకాల, మేజర్‌న్యూస్:** ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన గొప్ప త్యాగశీలి పొట్టి శ్రీరాములు అని పాకాల స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ ఎస్ వి రమేష్ కుమార్ అన్నారు. సోమవారం తెలుగు విభాగం ఆధ్వర్యంలో కళాశాలలో పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగు అధ్యాపకులు డాక్టర్ కే ఈశ్వర బాబు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్రం కోసం 58 రోజులపాటు నిరాహార దీక్ష చేసిన మహనీయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ మాశిలామణి, అధ్యాపకులు చిట్టి కళావతి,రమణమ్మ, రేఖ,వినోద్, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే స్థానిక తహసీల్దార్ వారి కార్యాలయం నందు అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి



వేడుకలను తహసీల్దార్ సంతోష్ సాయి తమ సిబ్బంది తో కలసి ఘనంగా నిర్వహించారు.

## తెలుగు భాషా రక్షణే పొట్టి శ్రీరాములుకు నివాళి

– పి. తులసినాథం నాయుడు



**పలమనేరు, మేజర్‌న్యూస్:** తెలుగు భాషా రక్షణే పొట్టి శ్రీరాములు కు ఘనమైన నివాళి అని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి. తులసినాథం నాయుడు అన్నారు. సోమవారం కళా మందిరంలో పొట్టి శ్రీరాములు జయంతి సందర్భం గా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత అసెంబ్లీ సమావేశాలలో తెలుగు మాధ్యమంలో చదువుకున్నప్పుడే విజ్ఞానం పెరుగుతుందని పేర్కొనడం పట్ల హర్షం ప్రకటిస్తున్నామన్నారు. రేపటి విద్యా సంవత్సరం నుండి తెలుగు మాధ్యమంలో బోధనకు శ్రీకారం చుట్టాలన్నారు. ప్రత్యేక తెలుగు రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములు కు అదే ఘనమైన నివాళి అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి కార్యదర్శి పుష్ప,నరేంద్రబాబు, జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి, చంద్రశేఖరయ్య, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## 10 తరగతి పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన ప్రాజెక్టు డైరెక్టర్



**కుప్పం, మేజర్‌న్యూస్ :** పదో తరగతి పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో కుప్పం ప్రాంత అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ వికాస్ మార్మాత్ సోమవారం పరీక్షా కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణకు తీసుకున్న చర్యలు, విద్యార్థులకు కల్పించిన సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లపై ఆయన అధికారులతో సమీక్షించారు. పరీక్షలు ఎలాంటి అంతరాయం లేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని సూచించారు.అలాగే విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, భద్రత తదితర విషయాల్లో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని సూచించారు.

## ఎమ్మెల్యే చొరవతో శరవేగంగా గుండోదుకనుమ రహదారి పనులు



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** గుండోదుకనుమ రహదారి పనులు వేగంగాజరుగుతున్నాయి ఇటీవల కూటమి ప్రభుత్వం రాయల చెరువు కు తూర్పు దిక్కున ఉన్న గ్రామాలకు తిరుపతికి దూరం తగ్గించడానికి సుమారు 3 కోట్లతో గుండోదు కనుమ రహదారి పనులు చేపట్టారు ఈ పనులు తుదిదశకి చేరుకుంటున్నాయి దీనితో టి టి కండ్రిగ కొత్త కండ్రిగపరమాల మిట్ట కండ్రిగ మోటా వారి కండ్రిగ లతోపాటు వడమాల పేటలో పలు గ్రామాలకు తిరుపతికి చేరుకోవడానికి సుమారు 10 కిలోమీటర్లు దూరం తగ్గుతుంది దీంతో అటువైపు గ్రామస్తులు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఈనెల చివరికి కనుమ రోడ్డు ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని గుత్తేదారు కోరా హరి ప్రసాద్ తెలిపారు.

## రైతన్న-మీకోసం కరపత్రాలు పంపిణీ



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం రైతన్నల కోసం ప్రవేశపెట్టిన రైతన్న-మీకోసం కరపత్రాలను మండలంలోని తంగేలిమెట్ట గ్రామంలో వ్యవసాయ అధికారిని వనిత ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షుడు మోహన మురళి కరపత్రాలు పంపిణీ చేశారు. ఇంటింటికి వెళ్లి రైతుల అభిప్రాయాలను తెలుసుకుని వారికి ప్రభుత్వం చేపడుతున్న వివిధ కార్యక్రమాలను గురించి విపులంగా వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పురుషోత్తం, టిడిపి నాయకులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## గణితం పట్ల విద్యార్థులకు భయాన్ని తొలగించాలి



**పాకాల, మేజర్ న్యూస్:** విద్యార్థులకు గణితం పట్ల చిన్న తనం ఉండే భయాన్ని ఉపాధ్యాయులు తొలిగించాలని పాకాల మండల విద్యా శాఖాధికారి బాబ్జి అన్నారు. ఆయన సోమవారం పదిపుట్ల బయలు మోడల్ ప్రైమరీ పాఠశాలను సందర్శించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో గణితం పట్ల ఉండే భయాన్ని చిన్నతనం నుంచే తొలిగించాలని కోరారు. ప్రతి రోజు విద్యార్థులకు ఇంటి పని ఇచ్చి ఉపాధ్యాయులు దానిని చూసి పిల్లలు చేసిన తప్పులను సరిదిద్దాలని పేర్కొన్నారు. గణితంలో కూడిక,తీసివేత, గుణకారం, భాగహారం ప్రతి విద్యార్థి చేసేటట్లు చూడాలని కోరారు.భిన్నాల్లో కూడా కూడిక ,తీసివేత నేర్పించాలని అన్నారు.ఇది వరకే సిలబస్ పూర్తి అయింది కావున అన్ని తరగతులకు పునఃచ్చరణ క్లాసెస్ నిర్వహించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేములయ్య,ఉపాధ్యాయులు, సి.ఆర్.పి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి

**పెద్దపంజాణి, మేజర్ న్యూస్ :** పొట్టి శ్రీరాములు జయంతిని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎన్ రెడ్డప్ప, ఎంపీడీవో బాలాజీ, ఉపాధి హామీ ఏపిఓ మురుగేషన్, వెలుగు ఏపీఎం నీరజ, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ హేమలత, పరిపాలనాధికారి సురేంద్ర రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ నాగరాజు, ఉపాధి హామీ, వెలుగు, మండల ప్రజా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.



## మీరు చేసే అవినీతి అక్రమాలు ప్రజలందరికీ తెలుసు : మాజీ ఎమ్మెల్యే కిలివేటి



**నాయుడుపేట, మేజర్ న్యూస్ :** స్వర్ణముఖి ఇసుక నుంచి మేనకూరు గ్రావెల్ దాకా, ఆరిమేనుపాడు నుంచి అత్తివరం దాకా మీ కుటుంబం చేస్తున్న వసూళ్లు నియోజకవర్గంలో బహిరంగ రహస్యమని ప్రతి ట్రాక్టర్ మట్టికి, ఇసుకకు ఎమ్మెల్యే ,మీ తండ్రి, మీ సోదరులు రేట్లు కట్టి దోచుకుంటున్న విషయం ప్రజలందరికీ తెలుసన్నారు. అక్రమంగా సంపాదిస్తూ మళ్ళీ దేవుడి మీద అబద్ధపు ప్రమాణాలు చేయడం మీ కుటుంబానికే చెల్లిందని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి సూళ్లూరుపేట నియోజకవర్గం అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మండిపడ్డారు. ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, ఆమె తండ్రి మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ఆమె సోదరులు కలిసి ఒక వసూళ్ల మాఫియాగా ఏర్పడి నియోజకవర్గాన్ని దోచుకుంటున్నారని ధ్వజమెత్తారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య నివాసంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కుటుంబం చేస్తున్న అరాచకాలను లెక్కలతో సహా బట్టబయలు చేశారు.ఎమ్మెల్యే సోదరులు , ఎమ్మెల్యే తండ్రి నియోజకవర్గంలో షాడో ఎమ్మెల్యేలుగా మారి అడ్డగోలు దోపిడీకి తెరలేపారని సంజీవయ్య ఆరోపించారు. మావిళ్లపాడు ఇసుక డిపో నుండి సుమారు రూ. 4 కోట్ల విలువైన ఇసుకను అక్రమంగా చెన్నైకి తరలించారని మండిపడ్డారు. 397 ఇసుక ట్రాక్టర్ల నుండి ఒక్కో వాహనానికి రూ. 15 వేల చొప్పున నెలకు రూ. 60 లక్షలు, 29 మద్యం షాపుల నుండి నెలకు రూ. 15 లక్షలు.. ఇలా మొత్తం నెలకు రూ. 75 లక్షల అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారనిధ్వజమెత్తారు.నాయుడుపేట మున్సిపాలిటీలో కేవలం రెండు నెలల్లోనే రూ. 60 లక్షల దొంగ బిల్లులు సృష్టించి ప్రభుత్వ ఖజానాను లూటీ చేశారని సంజీవయ్య విమర్శించారు. మెనకూరు ఫ్యాక్టరీల నుండి వస్తున్న కమీషన్లలో ఎమ్మెల్యే వాటా ఎంతఅని నిలదీశారు. అధికారులు ఎమ్మెల్యే కుటుంబానికి భయపడి సామాన్యులను వేధిస్తున్నారని, ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెట్టి నిర్బంధిస్తున్నారని ఆరోపించారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే విజయశ్రీ కుటుంబం చేస్తున్న గ్రావెల్, ఇసుక దోపిడీని ప్రశ్నించినందుకే వైకాపా నాయకులను టార్గెట్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి లాంటి నాయకులపై తప్పుడు కేసులు పెట్టడం మీ అసమర్థతకు నిదర్శనం అని. అక్రమ నిర్బంధాలతో ప్రతిపక్షాన్ని అణిచివేయలేరని ప్రజా క్షేత్రంలో మీకు తగిన బుద్ధి చెబుతాంఅని హెచ్చరించారు.అబద్ధాలు చెప్పడంలో మీ కుటుంబానికి చెల్లిందని. స్వర్ణముఖి నదిని గుల్ల చేస్తూ, ఇసుకను చెన్నైకి తరలిస్తూ.. మళ్ళీ ఏ పాపం ఎరుగనట్టు దేవుడి మీద ప్రమాణాలు చేయడం మీ కుటుంబానికే చెల్లింది అని సంజీవయ్య ఘాటుగా విమర్శించారు. ఒక పక్క అవినీతికి పాల్పడుతూ, మరోపక్క ప్రశ్నిస్తున్న వైకాపా నాయకులపై అక్రమ కేసులు పెట్టడం మీ అసమర్థతకు నిదర్శనమని ధ్వజమెత్తారు.మీ అక్రమాలను, మీ అవినీతిని ప్రశ్నిస్తే తప్పుడు కేసులు బనాయిస్తారా మీ అరాచకాలపై గొంతెత్తితే జైలుకు పంపుతారాఅని నిలదీశారు. ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా, ఎన్ని వేధింపులకు గురిచేసినా భయపడే ప్రసక్తే లేదని ఆయన తేల్చి చెప్పారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓర్వలేక, ఇప్పుడు తప్పుడు ప్రచారం చేస్తున్నారని సంజీవయ్య మండిపడ్డారు.

## త్యాగానికి నిలువెత్తు ప్రతిమ పొట్టి శ్రీరాములు

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** త్యాగానికి నిలువెత్తు ప్రతిమ పొట్టి శ్రీరాములు అని తహసీల్దార్ సి.హెచ్ హరికృష్ణ అన్నారు.



మండలంలోని స్థానిక రెవిన్యూ కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు.అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ నిజమైన త్యాగనిరతికి ప్రతి రూపం పొట్టి శ్రీరాములు అని, 1952లో భాషా సంయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు నాటి ప్రభుత్వం పై పోరాటం చేసి 58 రోజులు ఆమరణ దీక్ష చేపట్టి తన ప్రాణాలను సైతం తృణ ప్రాయంగా త్యజించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రమీలరాణి,డిప్యూటీ తహసీల్దార్ యువరాజు, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఏఈ మనోజ్,మండల విద్యాశాఖ అధికారి కస్తూరయ్యా తదితరులు పాల్గొన్నారు.

## కాళంగి నదిలో గుర్తు తెలియని మృత దేహం లభ్యం

**సూళ్లూరుపేట రూరల్, మేజర్ న్యూస్:** సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలోని శ్రీ ' చెంగా ళ్ళమ్మ ఆలయ సమీపంలో ఉన్న కాళంగి నదిలో గుర్తు తెలియని మృతదేహం లభ్యం. సదరు మృతి చెందిన వ్యక్తి సుమారు 45 సం॥ మృతిడి శరీరంపై ఎటు వంటి గాయాలు లేవు కనీసం బట్టలు లేకుండ కట్ డ్రాయి ర్ మాత్రమే ఉందని విషయం తెలుసు కున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతిడి అచూకి తెలిసిన వారు ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## రైతన్న మీకోసం : యూరియా పంపిణీ



**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాల మండలం బసవాపల్లి పంచాయతీ పరిధిలోని సీకే పల్లి గ్రామంలో రైతులకు యూరియా సరఫరా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గురజాల చెన్నకేశవులు నాయుడు, గుడిపాల ఎంపీపీ గోళ్ళ హరిప్రసాద్ చౌదరి, సింగిల్ విండో చైర్మన్ దేవపత్ని ప్రతాప్ నాయుడు పాల్గొని రైతులకు యూరియా పంపిణీ చేశారు. అనంతరం "రైతన్న మీకోసం" కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం అమలు చేస్తున్న పలు పథకాలపై కరపత్రాలను రైతులకు అందజేశారు. ఆ పథకాల వివరాలను చదివి వినిపిస్తూ రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్ర కోఆర్డినేటర్ రామకృష్ణ, వ్యవసాయ శాఖ అధికారులు సంగీత, స్థానిక సచివాలయం వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే రైతులు, నాయకులు దొరబాబు యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సురేష్, యువత అధ్యక్షుడు చల్లా, ఆన్బు, అబేలు తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవిని ఆదర్శంగా తీసుకోవాలి



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** అమరజీవి పొట్టి శ్రీరాములు ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని వెదురుకుప్పం టిడిపి పార్టీ అధ్యక్షుడు మోహన్ మురళి అన్నారు. సోమవారం వెదురుకుప్పంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 125 వ జయంతిని పురస్కరించుకుని పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, జిల్లా పార్లమెంటు ఆర్గనైజింగ్ కార్యదర్శి చంగల్రాయిరెడ్డి, టిడిపి నాయకులు రమణారెడ్డి, వరాలు, రాజశేఖర్ వర్మ, అనిల్, తిమ్మరాజు, తులసి రామ్, వెంకటేష్, రాణి, తిరుమల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి



**పెనుమూరు, మేజర్ న్యూస్:** తెలుగు జాతి కోసం ప్రాణాలర్పించిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు అని పెనుమూరు ఎంపీడీవో నీలకంఠేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో పొట్టి శ్రీరాముల జన్మదినం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూ ఎస్ ఏ ఈ రమేష్ బాబు, సూపరిండెంటెడ్ కిషోర్, సీనియర్ అసిస్టెంట్ కరుణాకరన్, జూనియర్ అసిస్టెంట్ అయ్యప్ప, స్వచ్ఛ స్వర్ణాంధ్ర మండల కోఆర్డినేటర్ మోతిలాల్, కంప్యూటర్ ఆపరేటర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో పురాతత్వ అన్వేషణ ప్రతిపాదనల స్థితేంటి

(మొదటిపేజీ తరువాయి)

పరిధిలో ఉన్న పురాతత్వ ప్రదేశాల జాబితా వివరాలు, గత ఐదేళ్లలో ప్రాంతీయ ఏఎస్ఐ కేంద్రాలు లైట్ డిటెక్షన్ అండ్ రేంజింగ్, గ్రౌండ్ పెనెట్రేటింగ్ రాడార్ వంటి అధునాతన సాంకేతిక సాధనాలను స్వీకరించడానికి మంజూరు చేసి, వినియోగించిన నిధుల వివరాలు.., ప్రాంతీయ ఏఎస్ఐ సిబ్బంది కోసం, ఈ సాంకేతికతలను ఉపయోగించడం కోసం ప్రభుత్వం ఏవైనా శిక్షణా సెషన్‌లను నిర్వహించిందా..?, అయితే, శిక్షణ పొందిన వ్యక్తుల సంఖ్యతో పాటు దాని వివరాలు ఏమిటి? అన్న అంశాలను సభ ముందుంచినట్లు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు. దీనికి తక్షణం స్పందించిన కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్. పురాతత్వ ప్రదేశాల అన్వేషణ త్రవ్వకాల కోసం అధునాతన సాంకేతిక సాధనాలు.., దానికి సంబంధించిన ఖర్చు అన్వేషణ, తవ్వకాల కోసం కేటాయించిన నిధులకు సంబంధించి పూర్తివివరాలను లిఖిత పూర్వకంగా సమాధానమిచ్చినట్లు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ చెప్పారు.నైపుణ్యం ఉన్న సంస్థలు ఇటువంటి శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తాయనీ.., 2025లో కల్చరల్ స్టడీస్ కోసం డిజిటల్ డాక్యుమెంటేషన్‌ను ఇంటిగ్రేట్ చేయడం అనే వర్క్‌షాప్‌కు హాజరు కావడానికి దక్షిణ ప్రాంతం నుండి 14 మంది అధికారులను ఏఎస్ఐ పంపిందని వివరించారు. పురాతత్వ తవ్వకాల కోసం వచ్చే ప్రతిపాదనలను సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలు ఆమోదించి, కేంద్రానికి పంపాల్సి ఉంటుందనీ చెప్పిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ.. గతంలో చేసిన తవ్వకాలకు సంబంధించిన నివేదికలు పూర్తి చేసిన వారికి మాత్రమే కొత్త ప్రతిపాదనలకు అనుమతి లభిస్తుందన్నారు. విదేశీ సంస్థలు లేదా వ్యక్తులతో కలిసి చేసే అన్వేషణలకు ముఖ్యంగా హోం , విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖల నుండి ప్రత్యేక అనుమతులు అవసరమని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్...ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో వివరించినట్లు చెప్పారు.2024లో తమిళనాడు నుండి 10 తవ్వకాల ప్రతిపాదనలు అందగా, కేంద్రం వాటన్నింటికీ అనుమతినిచ్చిందనీ, కీళడి వంటి ముఖ్యమైన ప్రదేశాలలో నివేదికల తయారీ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. ప్రస్తుతం రాజ్‌గిర్ (బీహార్), రాఖీగఢీ (హర్యానా), భీష్మక్‌నగర్ (అరుణాచల్ ప్రదేశ్), వరంగల్ కోట (తెలంగాణ) వంటి చోట్ల అత్యాధునిక సాంకేతికతతో అన్వేషణలు జరుగుతున్నాయని తెలిపారు. 2025–26 కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన భారత జ్ఞాన్ మిషన్ ద్వారా ప్రాచీన తాళపత్ర గ్రంథాల అన్వేషణ, పరిరక్షణ కోసం భారత ప్రభుత్వం రూ. 491.66 కోట్లు కేటాయించినట్లు తెలియజేశారు. ప్రస్తుతం అన్వేషణల కోసం సాంకేతికత , ప్రణాళికలు, అధునాతన టెక్నాలజీ, డ్రోన్ సర్వేలను విస్తృతంగా ఉపయోగిస్తున్నారనీ..,2030 నాటికి పురాతత్వ రంగాన్ని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించిందని ఆయన పేర్కొన్నారు. సముద్రగర్భ అన్వేషణల కోసం ప్రత్యేక విభాగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందనీ చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.., కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో వివరించినట్లు వెల్లడించారు.

## నగరపాలక సంస్థలో
# ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి కమిషనర్ ఎన్.మౌర్య, అధికారులు పుష్పాంజలి సమర్పించి, నివాళులు అర్పించారు. కమిషనర్ మాట్లాడుతూ భాషాప్రయుక్త రాష్ట్రం కోసం



58 రోజుల పాటు సుదీర్ఘ నిరాహార దీక్ష చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం నుంచే తెలుగు చరిత్ర పుట్టిందని తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం కోసమే కాకుండా స్వాతంత్ర్య ఉద్యమంలో సైతం పాల్గొన్న హోప్ప మహనీయుడు తెలిపారు. బలహీన వర్గాల హక్కుల కోసం కూడా గొప్ప పోరాటం చేశారన్నారు. పొట్టి శ్రీరాములు ఆశయాలను గౌరవిస్తూ, ఆయన స్మృతిని రాబోయే తరాలకు స్ఫూర్తిగా అందించాల్సిణ బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. ఆయన సేవలకు గుర్తుగా అమరావతిలో స్టేట అఫ్ సరిఫీస్ పేరుతో 58అడుగులతో విగ్రహం ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. కమిషనర్ వెంట అదనపు కమిషనర్ శారదా దేవి, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ ఆఫీసర్స్ సేతు మాధవ్, రవి, సర్వేయర్ కోటేశ్వరరావు, ఏసీపీ మధు, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, మేనేజర్ హాసీమ్, డిఈలు పాల్గొన్నారు.



# పొట్టి శ్రీరాములు చేసిన పోరాటానికి తెలుగు వాడిగా గర్విస్తున్నాం





**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి ఆంధ్ర రాష్ట్ర అవతరణకు అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన పోరాటానికి తెలుగు వాడిగా గర్విస్తున్నానని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. అమరజీవి పొట్టి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా రాష్ట్ర రాజధాని అమరవతిలో 58 అడుగుల పొట్టిశ్రీరాములు విగ్రహాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లతో కలసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ప్రజలందరూ వర్చువల్ విధానంలో వీక్షించే విధంగా అవకాశం కల్పించారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టరేట్‌లోని విసి హాల్ నందు ఏర్పాటు చేసిన పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్ ఆర్.గోవింద రావు, డిఆర్ఓ జి.నరసింహులు, హస్త కళల చైర్ పర్సన్ పసుపలేటి హరిప్రసాద్, గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ చైర్ పర్సన్ సుగుణమ్మ, యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహయాదవ్, మాజీ మంత్రి పనబాక లక్ష్మి, వన్నెకుల క్షత్రియ ఛైర్మన్ సి.ఆర్ రాజన్, మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, ఆర్యవైశ్య నాయకులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా రుయా ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసిన పొట్టి శ్రీరాములు విగ్రహానికి జిల్లా కలెక్టర్ పూల మాల వేసి అంజలి ఘటించారు.

కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ నిమిత్తం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగనిఅతిని గుర్తించేలా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మానవ వనరుల శాఖ మంత్రుల చేతుల మీదుగా రాష్ట్ర రాజధాని అమరావతిలో 58 అడుగుల అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ జరగడం తెలుగు వారికి గర్వకారణమన్నారు. పొట్టి శ్రీరాములు నిరావాడికంగా చేసిన 58 రోజుల ఆమరణ నిరాహారదీక్ష కారణంగానే భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అవతరించిందన్నారు. తెలుగు మాట్లాడే ప్రజలందరికీ ఒక రాష్ట్రం, గుర్తింపు, సాంప్రదాయ, కట్టుబాట్లు ఉండేలానే ఉద్దేశ్యంతో భారత దేశానికి స్వాతంత్ర్యం అవతరించిన అనంతరం పొట్టి శ్రీరాములు మరణానంతరం అప్పటి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఆధ్వర్యంలో కర్నూల్ రాజధానిగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ జరిగిందని, అనంతరం తెలంగాణగా పిలవబడే హైదరాబాద్‌లోని తెలుగు మాట్లాడే వారిని కలుపుకుని 1956 నవంబర్ 01న హైదరాబాద్ రాజధానిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అవతరించిందన్నారు. వీటితో పాటు తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాలు భాషా ప్రయుక్తంగా ఏర్పడ్డాయన్నారు. అమరజీవి పొట్టిశ్రీరాములు విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ప్రతి జిల్లాలో ప్రజలు వీక్షించేలా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. గాంధేయవదిగా ఉంటూ మహాత్మా గాంధీజీ చేపట్టిన ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని ఆయన ఆశీస్సులు, మన్ననలు పొందారన్నారు. పొట్టి శ్రీరాములు చేసిన త్యాగనిరతికి తెలుగు వాడిగా గర్వపడుతున్నానని కలెక్టర్ పేర్కొన్నారు. తిరుపతి ఎంఎల్ఏ మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు నిరాహారదీక్ష ఫలితంగా ఆంధ్ర రాష్ట్రం అవతరించిందని, పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా అమరావతిలో 58 అడుగుల విగ్రహం ఏర్పాటు చేసుకున్నామని, అలాగే తిరుపతి పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలతో సత్కరించుకున్నామన్నారు. తెలుగు వారు పడుతున్న కష్టాలను చూసి చలించి 58 రోజుల నిరవదిక నిరాహార దీక్ష చేశారన్నారు. తెలుగు వారి కోసం ఎనలేని కృషి చేసిన ఆయన త్యాగాన్ని మరువలేమన్నారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణతో తెలుగు వారు గర్వంగా జీవిస్తున్నామన్నారు. ఆర్య వైశ్యుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.







# ఇచ్చిన ప్రతి అర్జీకి పరిష్కారం - ఎమ్మెల్యే బొజ్జల

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్థవంతమైన నాయకత్వంలో మన కూటమి ప్రభుత్వం ప్రజా పాలనను ప్రజల ముంగిటకే చేరుస్తోంది. సోమవారం శ్రీకాళహస్తి క్యాంప్ కార్యాలయం లో ప్రజా వినతుల స్వీకరణ పబ్లిక్ గ్రీవెన్స్ శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కార్యక్రమం నిర్వహించి, నియోజకవర్గ ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ





ప్రజలసమస్య ఏదైనా పరిష్కరించడమే మన ప్రభుత్వ లక్ష్యం. క్యాంప్ ఆఫీస్‌కు వచ్చిన ప్రతి ఒక్కరితో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసు కున్నాను. కొన్ని సమస్యలపై తక్షణమే సంబంధిత అధికారులతో ఫోన్‌లో చర్చించి, పరిష్కారం దిశగా ఆదేశాలు జారీ చేశాను. ప్రజా సమస్యల పరిష్కారమే ఊపిరిగా మన ప్రయాణం కొనసాగుతుంది అని తెలిపారు.

జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116



## వైసీపీ నాయకురాలు షర్మిల ఠాగూర్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం మైనార్టీ మహిళా నాయకురాలు షర్మిల ఠాగూర్ కుటుంబంలో ఇటీవల చోటుచేసుకున్న విషాదం పట్ల మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. షర్మిల ఠాగూర్ కుటుంబ సభ్యులు షేక్ ఫాతిమా,షేక్ మలాన్ ఇటీవల అనారోగ్యంతో ఆకస్మికంగా మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సోమవారం వారి నివాసానికి వెళ్లిన మధుసూదన్ రెడ్డి గారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ధైర్యం చెప్పారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మరియు వ్యక్తిగతంగా తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షేక్ సిరాజ్ బాషా, మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ పఠాన్ ఫరీద్, సాగిరాభి, యువజన విభాగం అధ్యక్షులు శ్రీవారి సురేష్, జూమ్లేష, ఫజల్,గఫూర్,ఆరిఫ్, పట్టణ యువత అధ్యక్షులు మునికృష్ణారెడ్డి, అమ్మపాలెం సిరాజ్, జిలాని, అస్లాం, ఫిరోజ్, గౌస్ బాషా, షఫీ, కరిముల్లా, రసూల్, గిరి, చింత రాజేంద్ర, మురళి, నాగరాజు, రవి, నారాయణ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు కట్టుదిట్టమైన బందోబస్తు



**కుప్పం, మేజర్ న్యూస్ :** మండలంలో నిర్వహిస్తున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షల సందర్భంగా పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. కుప్పం ఎస్డీపీఓ పార్థసారధి సూపర్విజన్‌లో పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్డీపీఓ స్వయంగా పరీక్షా కేంద్రాలను సందర్శించి అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా నిర్వహించేందుకు పోలీసు సిబ్బందికి తగిన సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో అనవసరంగా గుంపులు గుమికూడకుండా చర్యలు తీసుకోవడంతో పాటు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పరీక్షల సమయంలో ఎలాంటి అక్రమాలు, మోసాలు జరగకుండా పోలీసు అధికారులు నిరంతరం నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయేందుకు అన్ని విధాలుగా సహకారం అందిస్తున్నామని ఎస్డీపీఓ తెలిపారు. కుప్పం మండల పరిధిలోని ఐదు పరీక్షా కేంద్రాల్లో సుమారు 2,500 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పోలీసు శాఖతో పాటు విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పని చేస్తున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద తీసుకున్న భద్రతా చర్యలను స్థానిక పాఠశాలల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు స్వాగతిస్తూ విద్యార్థులకు అనుకూల వాతావరణం కల్పించినందుకు పోలీసు అధికారులను అభినందించారు.

## మహిళా రైతులు పారిశ్రామిక వేత్తలుగా రాణించాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** రసాయన ఆధారిత వ్యవసాయం నుంచి సహజ వ్యవసాయ పద్ధతులు వైపు మళ్ళించి స్థిరమైన వ్యవ సాయ విధానాలను ప్రోత్స హించి మహిళా రైతులను సామాజిక పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే ముఖ్య ఉద్దేశమని ప్రాజెక్ట్ ప్రిన్సిపాల్ ఇన్వెస్టిగేటర్ డా.పి.నీరజ తెలిపారు. పద్మావతి మహిళా వర్సిటీ, మహిళా అధ్యయన విభాగం రూసా ప్రాజెక్ట్‌లో భాగంగా సేంద్రీయ ప్రకృతి వ్యవసాయంపై మహిళలకు మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం పనపాకం గ్రామంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై శిక్షణలో పర్యావరణహిత వ్యవసాయ పద్ధతులు, సేంద్రియ ఎరువుల తయారీ, సహజ కీటకనాశక విధానాలు, నేల ఆరోగ్య పరిరక్షణ మొదలైన అంశాలను ప్రాక్టికల్‌గా చేసి అవగాహన కల్పిం చనున్నామని తెలిపారు. అనంతరం రైతు సాధికార సంస్థకు చెందిన ట్రైనర్ శ్రీదేవి మాట్లాడుతూ సహజ వ్యవసాయ పద్ధతులను అవలంబించడం ద్వారా నేల సారాన్ని పెంపొందించడమే కాకుండా తక్కువ పెట్టుబడితో సుస్థిర రాబడి గడించి సమాజానికి ఆరోగ్య కరమైన ఆహారం అందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతుసాధికార సంస్థ సిబ్బంది సునీత, ఐ సిఆర్పిలు, సమీప గ్రామాల నుండి 27 మంది మహిళలు పాల్గొన్నారు.



# మహాత్మా గాంధీ పేరుతో గ్రామీణ ఉపాధి హామీ పథకం కావాలి

**- కొత్త పథకం మాకొద్దు**
**- ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు**



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం తిరుపతి జిల్లా కమిటీ సమావేశం శ్రీకాళహస్తి పట్టణం సుందరయ్య భవన్‌లో బాలకృష్ణ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై కక్షగట్టి కార్పొరేట్లకు అనుకూలంగా ఈ పథకాన్ని రద్దు చేయాలని భావించి మహాత్మా గాంధీ పేరుతో ఉన్న పాత గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి కొత్తగా విబిజి రాంజీ పేరుతో 125 రోజులు సంవత్సరానికి పని దినాలు కనిపిస్తున్నట్లు వ్యవసాయ కూలీలకు నమ్మబలికి బడ్జెట్లో నిధులు తగ్గించి, కూలీలకు ద్రోహం చేశారని విమర్శించారు. పాత పథకంలో సంవత్సరానికి ఇచ్చే నిధులలో 90 శాతం కేంద్ర ప్రభుత్వం ఇచ్చి కేవలం 10 శాతమే రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తున్నాయని తెలిపారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలపైన భారం మోపే విధంగా కొత్త పథకంలో కేంద్రం ఇచ్చే నిధులను 60 శాతానికి తగ్గించి, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం భరించే విధంగా తన మంద బలంతో పార్లమెంట్లో చట్టం చేశారని ఆవేదన చెందారు. ఈ చట్టానికి పార్లమెంటులో మన రాష్ట్రం నుంచి ప్రధాన ప్రతిపక్షం తో సహా కూటమి పార్టీలు మద్దతు పలకడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి భారంగా మారిన ఈ పథకాన్ని క్రమంగా రద్దు చేసే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవడం వ్యవసాయ కూలీలకు ద్రోహం చేయడమేనని తెలిపారు. ఈ పథకం పరిరక్షణకు గ్రామాల్లో ఉన్న వ్యవసాయ కూలీలు వద్దకు సంఘం కార్యకర్తలు పర్యటించి మోడీ తీసుకొస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వందవాసి నాగరాజు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేయాల్సింది పోయి ప్రజా సమస్యలు పరిష్కరించకుండా జటిలంగా మారుస్తున్నారని విమర్శించారు. గ్రామాల్లో నిత్యం వస్తున్న భూసంస్థలను పరిష్కరించడంలో రెవెన్యూ అధికారులు విఫలమైనారని దుయ్యబట్టారు . ప్రభుత్వం గ్రామాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలం ఇస్తున్నట్టు ప్రకటించినప్పటికీ రెండు సంవత్సరాలు గడుస్తున్న నేటికీ ఆచరణలో అమలు చేయడం లేదని ఆవేదన చెందారు. రైతుల భూ సమస్యలను పరిష్కారం కొరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించినప్పటికీ పీజిఆర్ఎస్లో అర్జీలు ఇచ్చినప్పటికీ కిందిస్థాయిలో రెవెన్యూ అధికారులు ఎండార్స్మెంట్లు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు తప్ప సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదు అని ఆవేదన చెందారు .రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యానికి పేద రైతులు బలవుతున్నారని మండి పడ్డారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష ,కార్యదర్శులు బాలకృష్ణ, దాసరి జనార్దన్ లు మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సక్రమంగా అమలుపరచుట కొరకు అవినీతి అక్రమాలు జరగకుండా కూలీలు కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ పేరుతో పాత గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని వారు కోరారు. దళితులు గిరిజనులు స్వాధీన అనుభవంలో ఉన్న ఇంటి స్థలాలకు పట్టాలు, సాగుభూములకు పట్టాలి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏప్రిల్ నెల మొదటి వారంలో జిల్లాలోని గ్రామాల్లో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ, మండల మహాసభలతో పాటు ఏప్రిల్ నెల 29, 30 తేదీలలో సత్యవేడులో జిల్లా మహాసభలు. నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర మహాసభలో మే నెల 6, 7 ,8 తేదీలలో అమలాపురంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహాసభల సందర్భంగా వ్యవసాయ కూలీలు పేద ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కాలపాటి గురవమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు నలుగురి రమణయ్య, రాజగోపాల్ జిల్లా కమిటీ సభ్యులు శంకరయ్య, ముని శంకర్, మురుగేష్, కృష్ణయ్య భాస్కర్, జేకే రమణయ్య తిరుపాలు, సుబ్బమ్మ వెంకటయ్య, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 150 పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోపా పంపిణీ

కుప్పం, మేజర్ న్యూస్ : రంజాన్ పండుగను పురస్కరించుకుని పేద ముస్లిం కుటుంబాలకు సహాయం అందించేందుకు బీసీఎన్ చారిటబుల్ ట్రస్ట్ ముందుకొచ్చింది. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ బి సి నాగరాజు మాట్లాడుతూ రంజాన్ నెలలో పేద ముస్లిం కుటుంబాలకు అవసరమైన నిత్యావసర సరుకులు అందించేందుకు “రంజాన్ తోఫా” కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పేద కుటుంబాలకు బియ్యం, పప్పులు, నూనె, బట్టలు వంటి అవసరమైన వస్తువులను అందజేయనున్నట్లు తెలిపారు. మొత్తం 150 కిట్లను సిద్ధం చేసి పేద ముస్లిం కుటుంబాలకు పంపిణీ చేసినట్టు వారు తెలిపారు. సమాజంలో ఉన్న పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ పండుగను ఆనందంగా జరుపుకునేలా చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు శాంతా నాగరాజ్, ఎన్. సునీల్ రాజ్, ఎన్. సాగర్ రాజ్, ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.



## ఇసుకను దొంగలించిన దొంగ 786 రఫీ : వైకాపా మండల అధ్యక్షులు అల్లూరు అనిల్ రెడ్డి

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట వైసిపి కార్యాలయంలో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు మండల అధ్యక్షులు అనిల్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కెలివేటి సంజీవయ్య పై 786 రఫీ చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని, కిలివేటి సంజీవయ్య ను విమర్శించే స్థాయి 786 రఫీ, ది కాదని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యను, నాపై చేసిన అసత్య ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని, గత వైసిపి ప్రభుత్వంలో 786 రఫీ చేసిన కొన్ని కార్యక్రమాల వల్ల సంజీవయ్య, నిన్ను దూరంగా పెట్టారు అని, నాయుడుపేటలోని షికారి లకు హామీలు ఇచ్చి వాళ్ళు ఉన్న స్థలంలో కాంప్లెక్స్ కట్టించి అదే కాంప్లెక్స్ లో ఒక రూమును తీసుకొని వైన్ షాప్ నడుపుతున్నది నువ్వు కాదా అని ఎద్దేవా చేశారు. దొరవారి సత్రం మావిళ్ళపాడు వద్ద ఉన్న ఇసుక రీచ్ ను కూటమి ప్రభుత్వం వచ్చిన రాత్రికి రాత్రే ఇసుకను దొంగిలించిన దొంగ వి నువ్వు కాదా అని ప్రశ్నించారు. నాయుడు పేటలో పార్టీని అడ్డం పెట్టుకొని అక్రమాలకు పాల్పడుతుంటే అవి మంచి పద్ధతి కాదు నీ ‘ తీరు మార్చుకో అన్నందుకే మా నాయుకుడు మాజీ ఎమ్మెల్యే సంజీవయ్య, పై విమర్శలు చేస్తావా, నీకు కొంచమైనా సిగ్గుందా అని అడుగు తున్నా రఫీ, నీ గతం మరిచి ప్రస్తుతం ఎమ్మెల్యేకి భజన చేస్తున్నావు, ఎన్నికల ముందు వైసిపికి వెన్ను పొడిచావు, రేపు నెలవల కుటుంబానికి వెన్ను పోటు తప్పదని అంటున్నారు, ప్రస్తుతం ఇది నీకు సినిమా ముందు చూపించే న్యూస్ రీల్ మాత్రమే , నీ అసలు సినిమా ఇంకా ఉంది, రఫి , ఎదురు చూస్తూ ఉండూ, నేను ఎక్కడా ఇసుక, కమ్మి, ని ఉచితంగా, గాని, నీలాగ దొంగిలించలేదు, నేను కాంట్రాక్టర్ల దగ్గర సొమ్ములు చెల్లించి తీసు కున్నాను , నువ్వు మా నాయుకుడు, పై, మా పార్టీపై విమర్శలు చేసే ముందు నీ చరిత్ర ఎందో చూసుకోమని అన్నారు. అంతే కాదు నీ ‘ ఉడుత. ఊపులకు ,తాటాకు చప్పళ్ళు కు భయపడే వ్యక్తుల ము కాదు అని అన్నారు.ఈ కార్యక్రమంలో జెట్టి వేణు యాదవ్, కృపాకర్ రెడ్డి, పోలూరు పద్మా మిల్టన్, అలవల సురేష్, బందిలి మహేష్, చిన్ని సత్యనారాయణ, తుపాకుల ప్రసాద్, మాదరపాక సురేష్, చిలక యుగంధర్, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.






# పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు : ఎమ్మెల్యే నాని

**చంద్రగిరి, మేజర్ న్యూస్ :** అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణం త్యాగంతోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు అయిందని చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని పేర్కొన్నారు. అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు చంద్రగిరి ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పులివర్తి నాని విచ్చేశారు. ఎమ్మెల్యే ఆర్డీవో రామ్మోహన్ , ఎంపీడీవో , ఎమ్మార్వో శివరామ విన్నర్ సుబ్బయ్య, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ముందుగా శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి ఎమ్మెల్యే నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు అకుంఠిత దీక్షతో తన ప్రాణత్యాగం వల్ల ఉమ్మడి ఆంధ్రరాష్ట్రం ఏర్పడిందని కొనియాడారు. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అలాంటి మహనీయుని జయంతిని జరుపుకోవడం మన అందరి బాధ్యత అన్నారు. యువత ఆయన త్యాగస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తిరుపతి నుంచే రైల్వే డివిజనల్ కార్యకలాపాలు నిర్వహించాలి

**– లోక్‌సభ జీరో అవర్‌లో ఎంపీ గురుమూర్తి డిమాండ్**

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి రైల్వే స్టేషన్‌కు సంబంధించిన రైల్వే విభాగ కార్యకలాపాలు ప్రస్తుతం గుంతకల్ నుంచి నిర్వహిస్తున్న నేపథ్యంలో, ప్రయాణికుల అధిక రద్దీ కారణంగా వాటిని కొంతవరకు తిరుపతి నుంచే నిర్వహించాల్సిన అవసరం ఉందని తిరుపతి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మద్దిల గురుమూర్తి లోక్‌సభ జీరో అవర్‌లో ప్రస్తావించారు. తిరుపతి దేశంలోని ప్రధాన పుణ్యక్షేత్రాల్లో ఒకటిగా ఉండటంతో పాటు ప్రముఖ విద్యా, వైద్య కేంద్రంగా కూడా నిలిచిందని ఆయన తెలిపారు. తిరుమలకు ఏడాది పొడవునా లక్షలాది మంది భక్తులు వస్తుండటంతో పాటు విశ్వవిద్యాలయాలు, వైద్య విద్యాసంస్థలు ఉండటం వల్ల విద్యార్థుల ప్రయాణాలు కూడా నిరంతరం కొనసాగుతాయని సభ దృష్టికి తీసుకెళ్లారు. తిరుపతి రైల్వే స్టేషన్, తిరుపతి––రేణిగుంట రైల్వే మార్గం



ద్వారా రోజుకు సుమారు లక్షన్నర మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారని, దీంతో రైల్వే కార్యకలాపాలు మరియు ప్రయాణికుల నిర్వహణపై అధిక ఒత్తిడి ఏర్పడుతోందని పేర్కొన్నారు. సాధారణంగా రైల్వే పరిపాలనా విధానాల ప్రకారం ప్రయాణికుల రద్దీ అధికంగా ఉండే ప్రధాన స్టేషన్ నుంచే విభాగీయ కార్యకలాపాలు నిర్వహించడం ఆనవాయితీ అని అన్నారు. అంతేకాకుండా తిరుపతి స్టేషన్ నుంచి ప్రయాణించే ప్రయాణికుల ద్వారా వచ్చే ఆదాయం కూడా పలు డివిజన్ కేంద్రాల కంటే ఎక్కువగా ఉందని గుర్తు చేశారు. కేంద్ర మంత్రులు, పార్లమెంటరీ కమిటీ సభ్యులు వంటి ప్రముఖుల తరచు పర్యటనలు కూడా తిరుపతికి జరుగుతున్న నేపథ్యంలో ఇక్కడ ప్రత్యక్షంగా రైల్వే విభాగ పర్యవేక్షణ ఉండటం అవసరమని చెప్పారు. అందువల్ల కనీసం వారానికి మూడు రోజులు అయినా రైల్వే విభాగ కార్యకలాపాలను తిరుపతి నుంచే నిర్వహించేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎంపీ గురుమూర్తి కోరారు.

# తెలుగువారి గుండెల్లో అమరజీవి చిరస్థాయి

**టిడిపి మండల అధ్యక్షులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్**

**ఓజిలి, మేజర్ న్యూస్:** ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం తన ప్రాణాలను పణంగా పెట్టిన అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రతి తెలుగువాడి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అధ్యక్షతన నిర్వహించిన పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటసుబ్బయ్య యాదవ్ మాట్లాడుతూ ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు 58 రోజుల పాటు సుదీర్ఘ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి, ప్రాణత్యాగం చేసిన మహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములు ఆయన చేసిన త్యాగం వల్లే మనం ప్రత్యేక రాష్ట్రంలో ఆత్మగౌరవంతో బతకగలుగుతున్నాం అని కొనియాడారు. అటువంటి త్యాగధనుడి జయంతి వేడుకలను జరుపుకోవడం మనందరికీ గర్వకారణమని నేటి తరం యువత ఆయన పోరాట పటిమను, ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకోవాలిఅని పిలుపునిచ్చారు.

**–భావితరాలకు అమరజీవి ఆదర్శప్రాయుడు : ఎంపీడీఓ**

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయాలు, ఆయన పోరాట పటిమ నేటి భావితరాలకు ఆదర్శప్రాయమని ఓజిలి ఎంపీడీవో నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆంధ్రుల చిరకాల స్వప్నమైన ప్రత్యేక రాష్ట్రం కోసం 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి, తన ప్రాణాలను పణంగా పెట్టిన గొప్ప త్యాగధనుడు పొట్టి శ్రీరాములు. అహింసా మార్గంలో ఆయన చేసిన పోరాటం దేశ చరిత్రలోనే చిరస్థాయిగా నిలిచిపోతుందని, అటువంటి మహనీయుడి జయంతి వేడుకలను మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించుకోవడం మనందరి బాధ్యతని ప్రతి ఒక్కరూ ఆయన త్యాగనిరతిని స్మరించుకుంటూ, అభివృద్ధి పథంలో ముందుకు సాగాలిఅని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి, నాయుడుపేట ఏఎంసీ డైరెక్టర్ కోడూరు కోటేశ్వరరావు, ఓజిలి పంచాయతీ కార్యదర్శుల, టీడీపీ సీనియర్ నాయకులు మైలం జయచంద్ర రెడ్డి, మండల స్థాయి అధికారుల, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఉద్యోగ చట్టాన్ని అమలు చేయాలి

**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఉద్యోగ చట్టాన్ని ప్రస్తుత కూటమి ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని, అదేవిధంగా మూడో ప్రపంచ యుద్ధాన్ని ఆపాలని రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వానికి ప్రముఖ న్యాయవాది,"భారతీయ దేశభక్తుల ఐక్యవేదిక" జాతీయ అధ్యక్షుడు పోతులూరి మాసుమయ్య భారత్ విజ్ఞప్తి చేశారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన ప్రభుత్వ ఉద్యోగ చట్టాన్ని కూటమి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి..మూడవ ప్రపంచ యుద్ధాన్ని ఆపాలనే నినాదంతో ఏర్పాటు చేసిన గోడ పత్రికను నేతలతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..నిరుద్యోగ సమస్యను రూపుమాపాలని గత 30 ఏళ్లుగా ఎన్నో ఉద్యమాలు చేసి నిరుద్యోగ సమస్యకు శాశ్వత పరిష్కారంగా విశ్వశాంతి ప్రభుత్వ ఉద్యోగ చట్టం కనుగొన్న విషయం మనందరికీ తెలిసిన విషయమే అన్నారు. ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ ఉద్యోగం అమలు చేయాలని అటు ఐక్యరాజ్యసమితి ఇటు ప్రపంచం లోని అన్ని దేశాలకు తెలియజేయడం, అంతర్జాతీయ న్యాయస్థానానికి తెలియచేయడం జరిగిందన్నారు. కాబట్టి తక్షణం కూటమి ప్రభుత్వం ఉద్యోగ చట్టాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసి ప్రపంచ మానవాళిని కాపాడి మూడవ ప్రపంచ యుద్ధాన్ని రాకుండా అడ్డుకోవాలని దేశ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్య ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ లకు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సుధాకర్ భారత్, వినోద్ భారత్, అనిల్ భారత్, ప్రభు భారత్, మల్లికార్జున భారత్, తేజ భారత్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్పీ ప్రధాన కార్యాలయంలో మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే "మీకోసం –– ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం సోమవారం జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ప్రజలకు తక్షణ న్యాయం అందించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల వివిధ రకాల ఫిర్యాదులను స్వీకరించి, బాధితుల సమస్యలను ఓపికగా విని పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులకు సూచించారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి ఆలస్యం జరగకూడదని స్పష్టంగా సూచిస్తూ, దివ్యాంగులు, వృద్ధులు మహిళలకు సంబంధించిన సమస్యలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో మొత్తం 80 ఫిర్యాదులు స్వీకరిం చబడగా, అందిన ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి పరిష్కారం నిమిత్తం సంబం ధిత పోలీస్ అధికారులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ వెంకట్రావు (పరిపాలన), సంబంధిత సీఐలు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# 14 ఏళ్ల బాలికలకు ఉచితంగా హెచ్‌పివి వ్యాక్సినేషన్

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరిలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం (జఆజ) నందు సోమవారం నాడు డాక్టర్ రాశినేని శిరీష , డాక్టర్ బొల్లినేని కుసుమ గారి ఆధ్వర్యంలో 14 ఏళ్ల వయస్సు గల బాలికలకు హెచ్‌పివి. వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ఈ వ్యాక్సిన్ యొక్క



ప్రాముఖ్యతను వివరించారు. ఆడపిల్లలకు భవిష్యత్తులో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ రాకుండా ఈ హెచ్ పి వి వ్యాక్సిన్ రక్షణ కల్పిస్తుందని చెప్పారు. ప్రభుత్వం ఎంతో ఖరీదైన ఈ వ్యాక్సిన్‌ను ప్రజల ఆరోగ్యం దృష్ట్యా పూర్తి ఉచితంగా అందిస్తోందని తెలిపారు. 14 సంవత్సరాల వయస్సు ఉన్న ప్రతి అమ్మాయి ఈ వ్యాక్సిన్ వేయించుకోవాలని కోరారు. చంద్రగిరి మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ వ్యాక్సిన్ గురించి మరిన్ని వివరాల కోసం లేదా వ్యాక్సిన్ వేయించుకోవడానికి మీ దగ్గరలోని ఆశా కార్యకర్తను , ఏఎన్ఎంని సంప్రదించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈఓ శివరాజు, సూపర్వైజర్ వాసుదేవరెడ్డి, ఎమ్మెల్ హెచ్పి నఫీసా, ఏఎన్ఎం లు కుమారి, సుశీల, ఆశా కార్యకర్తలు మంజుల, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# పరమహంస యోగానంద విద్యాలయంలో సిల్వర్ జూబ్లీ స్కాలర్‌షిప్స్



**శాంతిపురం మేజర్ న్యూస్:** స్థానిక మండల పరిధిలోని శ్రీ శ్రీ పరమ హంస యోగానంద విద్యాలయం నందు పాఠ్యాంశాలతో పాటు సహ పాఠ్య కార్యక్రమాలు ప్రతి శనివారం చక్కగా నిర్వహించి , విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారికి ప్రశంసా పత్రాలు ఇవ్వడం ఆనవాయితీ అందులో భాగంగా విద్యాలయ జాయింట్ కరస్పాండెంట్ రాధాకృష్ణన్ మరియు ప్రిన్సిపాల్ ఆజాద్ హుస్సేన్ ప్రాథమిక తరగతులకు ప్రశంసా పత్రాలు మరియు పథకాలు అందించారు. అదేవిధంగా విద్యాలయం స్థాపన జరిగి 25 సంవత్సరాలు /రజితోత్సవాన్ని పూర్తి చేసుకున్న కారణంగా విద్యాలయంలో 1 నుంచి 9వతరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు వ్రాత పరీక్షలో 75 శాతం పై మార్కుల సాధించిన వారికి బోధన రుసుములో 25% స్కాలర్‌షిప్ , 90శాతం పై మార్కులు సాధించిన విద్యార్థులకు బోధనా రుసుములో 50% స్కాలర్‌షిప్‌లి ఇవ్వబడుతుందని ప్రకటించడం జరిగింది. చక్కగా చదివే విద్యార్థులకు ఇది ఒక సువర్ణ అవకాశం అని యాజమాన్యం తెలియజేసింది.

# భూదానం ఆర్చ్ కు భూమి పూజ



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం శ్రీ ప్రసన్న తిరుపతి గంగమాంబ దేవస్థానం భూదానం ఆర్చ్ కు భూమి పూజ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కడ పొలిటికల్ చైర్మన్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ , దేవస్థాన చైర్మన్ బిఎంకే రవి చంద్రబాబు,రెస్కో చైర్మన్ ప్రతాప్ సెల్వ రాజు లు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు సభ్యులు కంద స్వామి, శరవణ , నరేష్ , జ్యోతిష్ , పూజారుల బృందం పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి

శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ , అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా శ్రీకాళహస్తి ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయం లో రీడర్స్, రిటైర్డ్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రంథాలయ అధికారితో కలిసి నివాళులు అర్పించిన ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీ రాములు చిత్రపటానికి పూలమాలవేసి పూజా కార్యక్రమం నిర్వహించి కొబ్బరికాయ కొట్టి నివాళులర్పించారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు 58 రోజులపాటు అమరణ నిరాహార దీక్ష నిర్వహించి తన ప్రాణాల సైతం పణంగా పెట్టి తెలుగు ప్రజల కోసం రాష్ట్రాన్ని సాధించిన మహానీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అన్నారు. తమిళనాడు తో కలిసి ఉన్నటువంటి తెలుగు ప్రజల కు ప్రత్యేక రాష్ట్రం కావాలని పోరాడి తన యొక్క పోరాట పటిమతో రాష్ట్రాన్ని సాధించినటువంటి మహానుభావుడు వారు అన్నారు అదేవిధంగా మన భవిష్యత్తు తరాలకు వారి యొక్క పోరాటపటిమ తెలుసుకోవాల్సిన అవసరం ఉందని గుర్తు చేస్తున్నామన్నారు. అదేవిధంగా వారి జయంతి సందర్భంగా రాష్ట్రంలో ఉన్నటువంటి కూటమీ ప్రభుత్వం గౌరవ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో మంత్రి లోకేష్ సారధ్యంలో ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని అమరావతిలో ఏర్పాటు చేస్తున్నారనీ వారికిచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. అటువంటి మహనీయుల చరిత్రను భవిష్యత్ తరాలకి తెలియపరచడం లక్ష్యముతో పని చేస్తున్నటువంటి ప్రభుత్వం చంద్ర బాబునాయుడు ది అన్నారు పూజా కార్యక్రమం అనంతరం విద్యార్థులకు రీడర్స్ స్వీట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలొ గ్రంథాలయ అధికారి ఎ.హరిక్రిష్ణ,రీడర్స్, రిటైర్డ్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## బండారుపల్లిలో రైతన్న మీకోసం కార్యక్రమం

**ఏర్పేడు మేజర్న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశం మేరకు రైతన్న మీ కోసం కార్యక్రమం ఏర్పేడు మండలం బండారుపల్లి గ్రామం లో జరిగింది. ఇంటింటికి వెళ్లి రైతులను కలిసి కరపత్రాలని నాయకులు అధి కారులతో రాష్ట్ర అధికారప్రతినిధి, ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలబెట్టే దిశగా ముందుకు సాగుదాం అదేవిధంగా పని చేస్తున్నటువంటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రంలో ఉన్నటు వంటి 46 లక్షల 85 వేల మంది రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 8985 కోటి రూపాయలను మూడు విడుదలగా పిఎం కిసాన్ ద్వారా ఒక రైతుకు ఆరువేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం వాటాగా 14 వేల రూపాయలని 20 వేల రూపాయలు రైతులు అందజేసిన టువంటి రైతు ప్రభుత్వం కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం జమ చేసిందన్నారు. గత రెండు రోజులు నాడు చివరి విడతగా 6000 అందించి నటువంటి జవాబుదారీ రైతు ప్రభుత్వం చంద్రబాబు నాయుడుది అన్నారు. రైతులు కొరకు రైతన్న మీకోసమే కార్యక్రమం ద్వారా పంచ సూత్రాలు కార్యక్రమం తీసుకొచ్చి అందులో నీటి భద్రత 2డిమాండ్ ఆధారిత పంటలు 3 అగ్రిటెక్ 4 ఫుడ్ ప్రాసెసింగ్ 5 ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు అని ఐదు అంశాలతో పంచ సూత్రాలు పేరుతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మీ వద్దకు పంపడం జరిగింది అన్నారు. రాష్ట్రంలో ఉన్న రైతాంగానికి భూగర్భ జలాలను పెంచి నీటి యొక్క భద్రత సమకూర్చి వారికి మెరుగైనటువంటి ఫలితాలను అందించాలని లక్ష్యంతో పని చేస్తున్నట్టు ప్రభుత్వం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం దానికి నిదర్శనమే దేశంలోనే ప్రప్రథమంగా మైక్రో ఇరిగేషన్ని వాడుతున్నటువంటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ఉద్యానవన పంటలనుకాలంలో రెండు లక్షల 33 వేల హెక్టార్లలో రెండు లక్షల పదివేల మంది రైతులని ప్రోత్సహించి సూక్ష్మ సేద్యాన్ని అమలుపరిచే1865 కోట్ల లబ్ధి చేకూర్చామన్నారు. మరి రెండు డిమాండ్ ఆధారిత పంటలు దీని ద్వారా మార్కెట్లో ఉన్నటువంటి మంచి రేటు ఉన్న పంటల వైపు లా మాకు చూపడం ఎగుమతులకి అవకాశం ఉన్నటువంటి పంటలను పండించడం వాటిని ప్రోత్స హించాల్సిందిగా మీకు ఈ కార్యక్రమం ద్వారా తెలియజేశామన్నారు. నాలుగు ఫుడ్ ప్రాసెసింగ్ రైతు పండించిన పంటలకు తగిన విలువ రావాలని కేవలం ముడి ఉత్పత్తులే అమ్మకం కాకుండా విలువ ఆధారిత ఉత్పత్తుల ద్వారా రైతు ఆదాయం పెంచాలని లక్ష్యంతో పని చేస్తున్నటువంటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రభుత్వం రైతన్న మీకోసమే కార్యక్రమం ద్వారా పంపినటువంటి ప్రభుత్వం నారా చంద్రబాబు నాయుడుది ఆ సందర్భంగా రైతులంతా కూడా పూర్తి మెలకువలు నేర్చుకొని మెరుగైన ఫలితాలు సాధిస్తూ సేంద్రియ వ్యవసాయం మాకు చూపి ఈ పంచ సూత్రాలను అనుసరించి ముందుకు పోవాలని రైతులను కోరుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివశంకర్ రెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం యాదవ్ చెరువుఅయ కట్టు సంఘ అధ్యక్షులు కృష్ణవేణమ్మ డైరెక్టర్ హరినాదాచారి పార్టీ నాయకులు రవి ఆచారి జయశంకర్ రెడ్డి పెద్ద ఎత్తున రైతులు పంచాయతీ కార్యదర్శి సచివాలయ అగ్రికల్చర్ అధికారి పాల్గొన్నారు.



# రెండు రోజుల్లో చెల్లిస్తాం.....ఆగండి

**మాకు నమ్మకం లేదు సార్..**

**ఓపిక నశించింది... ఇక సమరమే.**

**వేతనాలపై చెల్లించకపోవడంపై ఎస్వీయూ ఉద్యోగుల హెచ్చరిక**

**నేడు అసోసియేషన్ ఎగ్జిక్యూటీవ్ సమావేశం**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:** మరో రెండు, మూడు రోజుల్లో ఉద్యోగులకు వేతనాలు చెల్లిస్తామని అధికారులు అంటున్న మాటలు స్పష్టత లేదు. నెలలో సగం రోజులు పూర్తయినప్పటికీ ఇంతవరకు జీతాలు అందకపోవడంతో మాకు నమ్మకం లేదు సార్.. మీరు చెప్పే మాటలుకు.. మాకు ఓపిక నశించింది...సమరమే అంటూ ఉద్యోగులు లోలోపల ఆగ్రహంతో రగిలిపోతున్నారు. ఎస్వీయూలో ఇప్పటి వరకు వేతనాలు అందకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని, అధికారులకు పలు మార్లు విన్నవించినా పట్టించుకోలేదని, ఓపిక నశించిందని నాన్టీచింగ్ ఉద్యోగ సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం ఎగ్జిక్యూటీవ్ కమిటీ సభ్యులు సమావేశమై తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని అధికారులను హెచ్చరించారు. ఉగాది పండుగ రోజున కుటుంబ సభ్యులు పస్తులు ఉండాల్సిన దౌర్భాగ్యం రావడం బాధాకరమని ఆవేదన చెందుతున్నారు. ఎగ్జిక్యూటీ కమిటీ సమావేశంలో తీసుకునే నిర్ణయాల ప్రకారం ముందుకు వెళ్లామని తెలిపారు. ప్రతి నెలా ఇలాంటి బాధలు భరించలేమని, ప్రతి నెలా ఒకటో తారీఖు వస్తే ఇంట్లో మహిళ తాలిబొట్టులు తాకట్టు పెట్టి జీవనం సాగిస్తున్నామని మండిపడ్డారు. అధనపు గ్రాంట్ రూ.18.50కోట్లు ఇవ్వాలని ప్రభుత్వానికి విన్నవించామని అధికారులు చెబుతున్నారే తప్ప ఉద్యోగుల ఆవేధనపై స్పందించడం లేదన్నారు. మరో మారు మంగళవారం రిజిస్ట్రార్, రెక్టార్ కు అసోసియేషన్ తరపున విన్నవించి తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఉద్యోగులకు తక్షణం వేతనాలు చెల్లించకుంటే సమ్మె తప్పదని హెచ్చరించారు.

## కాలిన మృతదేహం కలకలం

**బంధార్లపల్లి సమీపంలోని మేకల బండ వద్ద ఘటన**
**18 నుండి20 ఏళ్లు వయసుగా నిర్ధారణ-డీఎస్పీ**
**సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఏఎస్పీ, డీఎస్పీ**
**దర్యాప్తు వేగవంతం చేస్తామన్న డీఎస్పీ**
**వైద్యుల సహాయంతో పోస్టుమార్టం**

**వెదురుకుప్పం, మేజర్న్యూస్:** వెదురుకుప్పం మండలం బంధార్లపల్లి సమీపంలోని మేకల బండ వద్ద గుర్తుతెలియని మృతదేహం కాల్చివేసి ఉన్నారన్న విషయం సోమవారం కలకలం రేపింది.. దీంతో బంధార్ల పల్లి సమీపంలోని గ్రామాలు ప్రజలు ఉలిక్కిపడ్డారు. మృతదేహాన్ని పూర్తిగా కాల్చివేయడంతో ఎవరిదై ఉండవచ్చును అన్నా చర్చ ముమ్మరంగా సాగింది. ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు వ్యక్తిని చంపి మేకల బండ వద్ద సమీపానికి తెచ్చి అక్కడ పడేసి కాల్చి వేశారా? లేక అదే స్థలంలో హత్య చేసి మృతదేహాన్ని గుర్తుపట్టలేని విధంగా కాల్చి వేశారా? అన్న సందేహాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారు. జరిగిన విషయంపై నగరి ఇంచార్జ్ డీఎస్పీ సాయినాథ్,తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం డీఎస్పీమాట్లాడుతూ సుమారు 18 నుండి 20 సంవత్సరాలు పైగా ఉన్న వ్యక్తిగా ఉన్నట్లు అనుమానాన్ని వ్యక్తం చేశారు. ఎక్కడో హత్య చేసి ఇక్కడకు తీసుకువచ్చి పెట్రోలు, లేక డీజిల్, మండే గుణం ఉన్న పదార్థాలతో గుర్తుపట్టలేని విధంగా కాల్చివేసిన ఆనవాళ్లు ఉన్నట్లు చెప్పారు. దీనిపై దర్యాప్తు వేగవంతం చేసి త్వరలోనే నిందితులను పట్టుకుంటామని తెలిపారు. అనంతరం వైద్యుల సహాయంతో కాల్చిన శవానికి శివ పరీక్ష నిర్వహించారు. ఇలాంటి సంఘటన సుమారు 30 సంవత్సరాల క్రితం మండలంలోని ఎర్రగుంట సమీపంలో ఓ వ్యక్తిని చంపివేసి పడేసిన సంఘటనను పచ్చికాపలంలో కొంతమంది చర్చించుకుంటున్నారు. కార్యక్రమంలో ఎస్పి రాజశేఖర్, డీఎస్పీ సాయినాథ్, సీఐ హనుమంతప్ప, శ్రీరంగరాజుపురం ఎస్ఐ సుమన్, కార్వేట నగరం ఎస్ఐ తేజశ్రీ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## పది పబ్లిక్ పరీక్షలు ప్రారంభం

**పెనుమూరు, మేజర్న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా ఎస్.ఎస్.సి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. పెనుమూరు మండలంలో జరిగే అన్ని పరీక్ష కేంద్రాలు వద్ద విద్యాశాఖ కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేపట్టినట్లు ఎంఈఓ రాజేంద్ర, ఎంఈఓ2 భాస్కర్ నాయుడు తెలిపారు. పరీక్షా కేంద్రాలకు ముందుగానే చేరుకున్న విద్యార్థులు తమ హాల్ టికెట్లను పరిశీలించుకున్నారు.విద్యార్థులు తమ వెంట తెచ్చుకున్న వాటర్ బాటిళ్లు, స్మార్ట్ వాచ్లను లోపలికి అనుమతించ లేదు. వేసవికాలం దృష్ట్యా విద్యార్థులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. విద్యార్థులు తల్లితండ్రులు ఆందోళన చెందవద్దని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహి స్తున్నట్లు తెలియజేశారు. పెనుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో200 మంది విద్యార్థులు పరీక్షలు రాయలు ఉన్నారని అయితే వీరిలో ఒకరు మాత్రం గై హాజరయ్యారని పబ్లిక్ పరీక్షల చీఫ్ అధికారి అశోక్ బాబు తెలిపారు. అదే విధంగా ఉగ్రాణం పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో98 విద్యార్థులు హాజరయ్యారని పరీక్షల చీఫ్ అధికారిని సత్యవేణి తెలిపారు.





## విజయ వాహిని ఫౌండేషన్ సంపూర్ణ ఆరోగ్యంపై అవగాహన

**తొట్టంబేడు మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలంలో విజయ వాహిని ఫౌండేషన్ ఆధ్వర్యంలో టాటా ట్రస్ట్ వారి సహకారంతో సంపూర్ణ ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా పోషకాహారం యొక్క అవసరం, విటమిన్ ల ప్రాధాన్యత, అంగన్వాడి కేంద్రాలలో అందిస్తున్న పోషకాహారం, మధ్యాహ్న భోజన పథకంలో పోషకాలు వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు . బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలు, చిన్న వయసులో గర్భధారణ వల్ల కలిగే అనర్థాలపై పాటలు నాటికల ద్వారా జయరావు కళాబృందం ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం శ్రీకాళహస్తి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో తొట్టంబేడు మండలం ఎగువ సాంబయ్యపాలెం గ్రామం , గుమ్మడిగుంట గ్రామం శాస్త్రి గిరిజన కాలనీలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ మారియమ్మ, విసిఎఫ్ ప్రోగ్రాం అసోసియేట్ వి. లక్ష్మి హాజరయ్యారు.



## భాను ప్రకాష్ రెడ్డికి టీచింగ్ అసోసియేషన్ సన్మానం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** టిటిడి పాలక మండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డిని ఉమ్మడి చిత్తూరు జిల్లా నాన్ టీచింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కందటి విశ్వేశ్వర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ మేరకు సోమవారం తిరుపతిలోని ఆయన నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వారి చిత్రపటాన్ని జ్ఞాపికగా అందజేసి సత్కరించారు.

## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** మహిళలు అన్ని రంగాలలో రాణించాలని వన్ స్టాప్ సెంటర్‌అడ్మిన్ చందురాణి తెలిపారు. అంతర్జాతీయ మహిళాదినోత్సవ వేడుకలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న 20 రోజుల హబ్' కార్యక్ర మంలో భాగంగా సోమవారం చిత్తూరు ప్రభుత్వాసుపత్రి ఆవరణలో గల వన్‌స్టాప్ సెంటర్ నందు అడ్మిన్ చందు రాణి ఆధ్వర్యంలో చిన్నారుల తల్లులకు క్విజ్‌పోటీలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభకనబరిచిన వారికి బహుమతులను ప్రధానం చేశారు.



## శ్రీవారి అన్నదానానికి 12 టన్నుల కాయగూరల విరాళం

**పలమనేరు మేజర్‌న్యూస్:** పలమనేరు నియోజకవర్గం కలియుగ దైవమైన తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వరస్వామివారి నిత్య అన్నదాన ప్రసాదవితరణ కోసం పలమనేరు మార్కెట్ కమిటీ నుండి సంచారజాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూసల రవి ఆధ్వర్యంలో 12 టన్నుల కాయగూరలను శ్రీవారి వాహనంలో పంపించారు. ఆయన మాట్లాడుతూ శ్రీవారి అన్నప్రసాదానికి మనం అందించే ప్రతి కాయగూర ముక్క వేలాది మంది భక్తుల ఆకలి తీరుస్తుంది. లోక రక్షకుడైన ఆ శ్రీనివాసుడికి సేవచేసుకునే ఈ సువర్ణ అవకాశాన్ని దాతలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. భక్తుల ఆకలి తీర్చే ఈ మహోత్కార్యంలో భాగస్వాములు కావడం మనందరి అదృష్టమన్నారు. స్వామివారికి కాయగూరలు సమర్పించే ఈ విశేష అవకాశం మన ప్రాంతానికి నెలకు ఒక్కసారి మాత్రమే లభిస్తుంది. ఈసారి సుమారు 12 టన్నుల నాణ్యమైన కాయగూరలను సేకరించి తిరుమలకు తరలించామన్నారు. ?రైతులు,మండీ యజమానులు, ఆర్. రెడ్డప్ప రెడ్డి, వి.ఆర్.ఆర్ కందస్వామి రెడ్డి, సాధారణ భక్తులు తమ శక్తి మేరకు కాయగూరలను అందజేశామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న వారి సిబ్బంది, లయన్స్ క్లబ్ చైర్మన్ జయశంకర్, యువ నాయకులు గిరిధర గోపాల్, బిఆర్సి కుమార్, గణేష్, బాలాజీ, గోవిందస్వామి, బాబు, వేణుగోపాల్ నాయుడు, మురగయ్య, వెంకటేష్, తదితరులు హాజరయ్యారు.



## గోశాలకు పశుగ్రాసం విరాళం

**పలమనేరు మేజర్‌న్యూస్:** పలమనేరు రూరల్ మండలంలోని జగమర్ల పంచాయతీ పరిధిలోని దేవళంపేటలో ఉన్న పార్వతీ సమేత శ్రీ వందన మల్లేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధంగా కీలపట్ల అన్నం సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న గోశాలకు పలమనేరు పరిరక్షణ సమితి, దాత సేగు రాఘవయ్య సహకారంతో ఒక మినీ లారీ ఎండు వరి పశుగ్రాసాన్ని అందజేశారు. పీ.పీ.ఎస్ అధ్యక్షుడు నరసింహులు, గౌరవాధ్యక్షుడు ఆనందబాబు, కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ వేసవి కాలంలో పశువులకు పచ్చిక లభ్యం కష్టం అయ్యే పరిస్థితుల్లో గోశాలలోని పశువుల సంరక్షణ కోసం పశుగ్రాసం సమకూర్చడం సహేతుకమని తెలిపారు. అన్నం సొసైటీకి చెందిన శ్రీధర్ స్వామి గోశాల నిర్వహణకు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దొరస్వామి, జగన్నాథం,విజయకుమార్,రామచంద్ర, వీరభద్ర గౌడు, శ్రీపురం సీతారామయ్య, రెడ్డప్ప, పొన్ముడి, సాంబయ్య, శేఖర్, సురేంద్ర పాల్గొన్నారు.



## అమరజీవి పొట్టి శ్రీరాములుకి ఎమ్మెల్యే ఘన నివాళి

**తిరుపతి, మేజర్‌న్యూస్:** అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా రుయా ఆస్పత్రి సర్కిల్ లోనిఆయన విగ్రహానికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కార్పొరేషన్ కమిషనర్ మౌర్యులు సోమవారం ఉదయం పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మగౌరవం కోసం ప్రాణాలు అర్పించిన గొప్ప నాయకులు పొట్టి శ్రీరాములు అన్నారు. మద్రాసు రాష్ట్రంలో తెలుగు వాళ్ళు పడిన అవమానాలు, కష్టాలను చూసి తట్టుకోలేక ప్రాణత్యాగం చేసిన గొప్ప వ్యక్తి పొట్టి శ్రీరాములు అని ఆయన అన్నారు. 58 రోజులు పొట్టి శ్రీరాములు దీక్ష చేసి అమరుడు కావడంతోనే దేశంలో భాషా సంయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు బీజం పడిందని ఆయన చెప్పారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పొట్టి శ్రీరాములు త్యాగాన్ని భావి తరాలకు చాటేలా అమరావతిలో 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు సోమవారం ప్రారంభించారని ఆయన తెలిపారు. ఆర్యవైశ్యుల సంక్షేమానికి ఎన్డీఏ కూటమి కట్టుబడి ఉందనని ఆయన చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా ప్రభుత్వం నిర్వహిస్తున్నదని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షురాలు పనబాక లక్ష్మి, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, గ్రీన్, బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్ పర్సన్ సుగుణమ్మ, రాష్ట్ర హస్తకళాభివృది కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, శ్రీధర్ వర్మ, బిజి కృష్ణయాదవ్, రాజా రెడ్డి, ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు దండుకుర్తి నరసింహులు, జనసేన రాజా రెడ్డి, క్రికెట్ విజయ్, కీర్తన, సుభాషిణి, ఆముదాల వెంకటేష్, వెంకటేశ్, నీలాద్రి, లచ్చి, ఆర్కాట్ కృష్ణప్రసాద్, మధు, రమేష్ నాయుడు, వినోద్ రాయల్, జీవన్, శిరీషా, దిలీప్, సరిత నాగరాజు, ఆళ్వార్ మురళీ పాల్గొన్నారు.



## నేటితో ముగియనున్న ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జిల్లా వ్యాప్తంగా గత నెల 23 నుంచి ప్రారంభమైన ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలు మంగళవారంతో ముగియనున్నాయి. మంగళవారం సైన్స్ గ్రూప్ విద్యార్థులకు ఇంటర్ ఫస్ట్ ఇయర్ కెమిస్ట్రీ పేపర్-1 పరీక్ష జరగనుంది. ఈ పరీక్షకు జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 84 పరీక్షా కేంద్రాలలో సుమారు 24వేల మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. ఈ మేరకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

## బంగారు పాల్యం మండల అధికారులను కలిసిన రాష్ట్ర ఆర్టిఐ అధ్యక్షులు సంస్థ కమిటీ సభ్యులు

**పూతలపట్టు, మేజర్‌న్యూస్:** బంగారుపాలెం మండల. పరిధిలోని సోమవారం రోజు మండల పరిధిలోని అధికారులను కలిసిన ఆర్టిఐ ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర అధ్యక్షులు జన్నావుల సురేంద్ర ఆధ్వర్యంలో రాష్ట్ర ఆర్టీఐ సభ్యులు జిల్లా ఆర్టిఐ సభ్యులు నియోజవర్గ ఆర్టీఐ సభ్యులుమండల ఆర్టిఐ సభ్యులు అందరూ కలిసి మండల అధికారులైన ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ శిరీష్, మండల హౌసింగ్ ఏఈ జ్ఞాన శేఖర్, మండల ఎంఈఓ రమేష్, మండల పిఆర్ఏఈ కృష్ణయ్య, మండల సిడిపిఓ వినత శ్రీ, మండల ఏపిఎం రవి,సెక్రెటరీ శేషు, వీఆర్వో వెంకటరత్నం, వీరందరిని ఈరోజు అధికారం గా ఆర్టిఐ ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ సంస్థకమిటీ సభ్యులు కలవడం జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు, వెంకటరమణ, వెంకటేష్ రెడ్డి, రెడ్డప్ప, మొగిలేష్, సుందరం, జై చంద్ర, శ్రీనివాసులు, పవన్, చిట్టి, రాహుల్, రఘు, మోహన్, ప్రతాప్, భరత్, వేణునాయుడు, తదితరులు ఆర్టీఐ సంస్థ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





## నగరపాలక సంస్థలో పీజీఆర్ఎస్‌కు 35 వినతులు : కమిషనర్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 35 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 22 మంది కార్యాలయంకు నేరుగా వచ్చి వినతులు సమర్పించగా, 13 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా శివజ్యోతి నగర్ గుడి దగ్గర మురుగునీరు ఆగిపోతున్నాయి పరిష్కరించాలని, ఆకుతోట వీధిలో రోడ్డు వేయాలని, కాలువలు మరమ్మత్తు చేయాలని, ఒకే ఇంటికి రెండు వాటర్ బిల్లులు వస్తున్నాయి పరిష్కరించాలని, సుబ్బారెడ్డి నగర్‌లో పాడైపోయిన కాలువలు నిర్మించాలని, శంకరంబాడీ విగ్రహంకు నిచ్చెన ఏర్పాటు చేసి, సుందరీకరణ చేయాలని, టిడిఆర్ బాండ్లు ఇప్పించాలని, ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులు పరిష్కరించాలని, రైతు బజార్ వద్ద రోడ్డుపై షాపులు పెట్టడం వలన ట్రాఫిక్ ఎక్కువగా ఉంది పరిష్కరించాలని, సత్యనారాయణ పురం సమీపంలోని అన్నమయ్య నగర్ లో రోడ్డు పై గుడి నిర్మిస్తున్నారు పరిష్కరించాలని, గొల్లవాణిగుంట, పూలవాణి గుంట, ఆటోనగర్ లలో పారిశుధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని, కాటన్ మిల్ వద్ద రోడ్డు మరమ్మతులు చేయాలని కోరారు. ఆయా విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ శారదా దేవి, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు, ఏసీపీలు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

